

మూడు నెలల పింఛన్ ఒకేసారి తీసుకోవచ్చు

మూడో నెల కూడా తీసుకోకపోతే రద్దు

ఈ నెల ఒకటి నుంచే అమల్లోకి..

రాజమహేంద్రవరం, నవంబరు 21(ఆంధ్రజ్యోతి) : పింఛన్‌దార్లకు శుభవార్త. పింఛన్ ఇచ్చే సమయంలో అందుబాటులో లేకపోయినా,ఏదైనా ఊరెళ్లినా, మూడు నెలలకోసారి తీసుకోవచ్చు. కానీ మూడో నెల కూడా పింఛన్ తీసుకోవడానికి అందుబాటులో లేకపోతే అది రద్దవుతుంది. మళ్లీ నాల్గో నెలలో అందుబాటులోకి వస్తే కొత్త పింఛన్ మాత్రం ఇస్తారు. బకాయిలు ఇవ్వరు.ఈ మేరకు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖకు చెందిన సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) జి.వీరపాండ్యన్ ఉత్తర్వులు జారీ చేసినట్టు డీఆర్‌డీఏ పీడీ మూర్తి తెలిపారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశాల మేరకు ఇది ఈ నెల 1 నుంచే అమల్లోకి వచ్చినట్టు పరిగణిస్తారన్నారు. ఒక నెల పింఛన్ తీసుకోకపోతే పింఛన్‌దారుడు తాత్కాలికంగా వలసవెళ్లినట్టు భావించి, రెండో నెల పింఛన్‌తో పాటు ఒకటో నెల బకాయి ఇస్తామన్నారు. వరసగా రెండు నెలలు తీసుకోకపోతే మూడో నెలలో రెండు నెలల బకాయితో పాటు మొత్తం 3 పింఛన్ల సొమ్ము తీసుకోవచ్చని చెప్పారు. కానీ వరుసగా మూడు నెలల పాటు పింఛన్ తీసుకోకపోతే మొత్తం రద్దవుతుందని చెప్పారు.ఒక వేళ పింఛన్‌దారు తర్వాత నెలలో వస్తే సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్, ఎడ్యుకేషన్‌సెక్రటరీ, ఎంపీడీవో ద్వారా కొత్తపెన్షన్ పొందవచ్చన్నారు. కానీ పాత నెల పింఛన్‌కు అర్హత ఉండదన్నారు.

భారీ వాహనాలకు నో వే!

కొవ్వూరు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : కొవ్వూరు-రాజమహేంద్రవరంలను కలుపుతూ నిర్మించిన రోడ్ కం రైలు బ్రిడ్జిపై భద్రత దృష్ట్యా భారీ గడ్డర్లు ఏర్పాటు చేశారు. రోడ్డు కం రైలు బ్రిడ్జి బలహీనపడడంతో గతంలోనే భారీ వాహనాలను నిషేధించారు. వంతెనపై చిన్న వాహనాలతో పాటు ఆర్టీసి పల్లెవెలుగు బస్సులకు మాత్రమే అనుమతులు మంజూరు చేశారు. గతంలో ఆర్అండ్‌బీ అధికారులు ఏర్పాటు చేసిన గడ్డర్లను రాత్రి సమయాల్లో భారీ వాహనాలు ఢీకొట్టడంతో కింద పడిపోయేవి. పోలీసు అధికారుల సూచనల మేరకు బ్రిడ్జికి ఇరువైపులా రైల్వేశాఖ ఆధ్వర్యంలో శాశ్వతంగా భారీ గడ్డర్లను ఏర్పాటుచేశారు. విజయవాడ,విశాఖపట్నం నుంచి వచ్చే ప్రైవేటు, ఆర్టీసీ హైటెక్, ఎక్స్‌ప్రెస్ బస్సులు సైతం గామన్‌బ్రిడ్జి మీదుగా తిరిగి రావాల్సిందే.




రోడ్ కం రైలు బ్రిడ్జి పైకి భారీ వాహనాలు రాకుండా ఏర్పాటు చేసిన భారీ గడ్డర్లు

అనపర్తిలో అధికారుల తనిఖీలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

అనపర్తి, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : రుడా నిధులు పక్కదారి పట్టడంపై అధికారులు ఆరా తీశారు. ఆంధ్రజ్యోతిలో "రుడా నిధులు హాంఫట్" శీర్షికన గురువారం ప్రచురితమైన కథ నంపై రుడా అధికారులు స్పందించారు.ఈ మేరకు గురువారం ఉదయం అనపర్తికి చేరుకుని పంచాయతీ రామాలయ ఆవరణలో ఉన్న కళావేదిక వద్ద రుడా నిధులతో నిర్మించిన వేదిక గోడలను పరిశీలించారు.నిర్మాణం చేపట్టిన గోడల కొలతలు తీసుకున్నారు.ఈ మేరకు అధికారులను ప్రశ్నించగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్మాణ కొలతలు సేకరించామని తెలిపా రు. ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారు.రుడా నిధులతో చేపట్టిన ప్రతి అభివృద్ధి పనిపైనా లోతుగా దృష్టి సారించి.. అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు చేపట్టి నిధులు రికవరీచేయాలని ప్రజలు కోరుతున్నారు.



అనపర్తిలో కళావేదిక వద్ద కొలతలు తీసుకుంటున్న సిబ్బంది



రోడ్డుపై ఎస్పీ తనిఖీలు

ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా నడుచుకోండి

ఎస్పీ నరసింహ కిశోర్

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల చాలా మర్యాదగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ డి. నరసింహకిశోర్ సూచించారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరు పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణం, రికార్డు రూమ్‌ను పరిశీలించి మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల స్కూల్స్, హోటల్స్ తదితర ప్రదేశాల్లో నిఘా ఏర్పాటు చేయాలన్నారు.ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, నేర నియంత్రణ నివారణ చర్యలు చేపట్టాలన్నారు. రాత్రి, పగలు బీట్ల పనితీరును నిరంతరం మానిటరింగ్ చేయాలని అప్పుడే నేరాలు తగ్గుతాయని తెలిపారు. రౌడీషీటర్ల కదలికలు, కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి రోజు డ్రంకెన్ డ్రైవ్ ,ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించాలన్నారు. సిబ్బంది సమ స్యలు తెలుసుకుని పరిష్కరిస్తామన్నారు.

ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు వద్దు

వామపక్ష నాయకుల ధర్నా

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని సీపీఐ, సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. రాజమహేంద్రవరం విద్యుత్‌భవన్ ఎదుట గురువారం సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ రూ.17 వేల కోట్లకు పైగా ఉన్న విద్యుత్ ట్రూఅప్ చార్జీల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని కోరారు. విద్యుత్ స్మార్టు మీటర్ల ఏర్పాటు ప్రజలకు ఉరితాళ్లుగా మారుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే వీటిని నిలిపివేయాలని కోరారు. విద్యుత్ వినియోగదారుల అనుమతి కూడా లేకుండా చిన్న, మధ్యతరగతి వ్యాపార సంస్థలతో సహా అందరికీ స్మార్ట్ మీటర్లు పెట్టడం అన్యాయమన్నారు. దీన్ని విద్యుత్ వినియోగదారులు ప్రతిఘటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం నగర కార్యదర్శులు కొండలరావు, పవన్, ఐద్వా నాయకురాలు తులసి,కె.రామకృష్ణ, రాజా, రామకృష్ణ, సావిత్రి, రాంబాబు, యడ్ల లక్ష్మి, అప్పలనాయుడు పాల్గొన్నారు.

కుమార్తె వెళ్లిపోయిందని.. తల్లి ఆత్మహత్య

నిడదవోలు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : తన కుమార్తె ఇంటి నుంచి వెళ్లిపోవడంతో మనస్తాపానికి గురై తల్లి ఆత్మహత్యకు పాల్పడింది. నిడదవోలు మండలం కోరుమామిడికి చెందిన యజ్జవరపు ఆదిలక్ష్మి(42) కుమార్తె ఇటీవల ఇంటి నుంచి వెళ్లిపోయింది. అప్పటి నుంచి ఆమె ముభావంగా ఉంటుంది. ఇదిలా ఉండగా ఈ నెల 19వ తేదీ మం గళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగేసింది. కొద్ది సేపటికి కుటుంబీకులు గమనించి నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్య సేవల నిమిత్తం రాజానగరం జీఎస్ఎల్ ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ గురువారం మృతిచెందింది. మృతురాలి భర్త సత్తిబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సమిశ్రగూడెం ఎస్ఐ కె.వీరబాబు తెలిపారు.

దుబాయ్ స్నేహితులు చోరీలు చేస్తున్నారు! 7

లాభాల్లేవ్.. నష్టాలే!



మద్యం వ్యాపారుల గగ్గోలు



- జిల్లాలో 125 షాపులు
- అమ్మకాలు బాగు..బాగు
- అయినా తగ్గని నష్టాలు
- నెలకూ రూ.5 లక్షల నష్టం
- ప్రస్తుతం 10 శాతమే కమీషన్
- గెజిట్ మేరకు కమీషన్ ఇవ్వాలి
- 20 శాతానికి డిమాండ్
- మరోవైపు బెల్ట్ షాపుల జోరు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

మద్యం వ్యాపారంలో నష్టాలు వస్తున్నాయని లైసెన్స్‌దారులు గగ్గోలు పెడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 125 మద్యం షాపులకు నోటిఫికేషన్ విడుదల చేయగా 4384 దరఖాస్తులు వచ్చాయి. సుమారు రూ.87 కోట్ల ఆదాయం వచ్చింది. జిల్లా వ్యాప్తంగా ఒక్కో షాపునకు సుమారుగా 35 దరఖాస్తులు అందాయి. అంటే ఈ లెక్కన ఒక్కో షాపునకు దరఖాస్తు ఫీజు రూపేణా వచ్చిన ఆదాయమే అక్షరాలా రూ.70 లక్షలు. చాలా మంది సిండికేట్‌గా ఏర్పడి 200 నుంచి 300 పైనే దరఖాస్తులు చేశారు. ఒక్కో సిండికేట్‌కు 10 నుంచి ఐదు షాపులు మాత్రమే దక్కాయి. దీంతో ప్రస్తుతం మద్యం వ్యాపారంలో భాగస్వాములు పెరిగిపోయారు. దరఖాస్తు ఫీజు రూపేణా చేసిన ఖర్చు కోట్లు దాటింది.ప్రస్తుతం మద్యం అమ్మకాలు బాగానే ఉన్నా లైసెన్స్‌లకు ఫీజు రూపేణా ఖర్చు చేసిన దానితో పోల్చి చూసుకుంటే నష్టాలు వస్తున్నాయి. దీంతో వ్యాపారులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం నోటిఫికేషన్ ముందు 20 శాతం కమీషన్ ఇస్తానని ప్రకటించింది. దీంతో మద్యం వ్యాపారులు పెద్ద ఎత్తున క్యూకట్టారు. ప్రస్తుతం 10 నుంచి 11 శాతమే కమీషన్ రావడంతో నష్టాలు వస్తున్నాయని.. 20శాతం చేయాలని కోరుతున్నారు. కమీషన్ పూర్తిగా ఇవ్వకపోవడం వల్ల ఒక్కో దుకాణదారు నెలకు రూ.5 లక్షల వంతున నష్టపోతున్నట్టు వాపోతున్నారు.

జిల్లాలో 205 కోట్ల అమ్మకాలు

మద్యం కొత్తపాలసీ ప్రకారం గత నెల 16 నుంచి జిల్లాలో మొత్తం 125 ప్రైవేటు మద్యం దుకాణాలు ఆరంభించిన సంగతి తెలిసిందే. జిల్లాలో మద్యం డిపోలు రెండు ఉన్నాయి. రాజమహేంద్రవరంలో డిపో పరిధిలో 125 ఉన్నాయి.అందులో రాజమహేంద్రవరం పరిధిలో 74, అంబేడ్కర్ కోనసీమ పరిధిలో 40, ఏజెన్సీ ప్రాంతంలో 11 ఉన్నాయి. మొత్తం 27 బార్లు ఉన్నాయి. చాగల్లు డిపో పరిధిలో 111 దుకాణాలు , 10 బార్లు ఉన్నాయి.అందులో కొవ్వూరు డివిజన్‌లో 43, పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో 40, ఏలూరు జిల్లా పరిధిలో 28 దుకాణాలు ఉన్నాయి.మొత్తం రాజమహేంద్రవరం, చాగల్లు డిపోల పరిధిలో 236 దుకాణాలు ఉన్నాయి. 37 బార్లు ఉన్నాయి. వీటి పరిధిలో అక్టోబరు 16 నుంచి ఈ నెల 21వ తేదీ వరకూ రూ.205 కోట్ల మద్యం అమ్ముడైంది. అక్టోబరులో 100 కోట్లు, నవంబరులో ఇప్పటి వరకూ రూ.105 కోట్లు అమ్మకాలు జరిగాయి. జిల్లాలో షాపులు మొద లైన తర్వాత బార్లలో అమ్మకాలు తగ్గినట్టు చెబు తున్నారు.మరో వైపు బెల్ట్ షాపుల జోరు పెరి గినట్టు సమాచారం. దీంతో అధికారులు విస్తృతంగా దాడులు చేస్తున్నారు.ఇప్పటి వరకూ 80 కేసులు నమోదు చేశారు. సారా కేసులు 8 నమోదు చేశారు.బెల్ట్ షాపుల నియంత్రణకు చర్యలు చేపడుతున్నారు.

కోర్టుకు 11 మంది లైసెన్స్‌దార్లు

రాజమహేంద్రవరం రూరల్‌లో 7, అర్బన్4 పరిధిలో నాలుగు షాపుల లైసెన్స్‌దారులు కోర్టు కెళ్లారు.దీంతో వారికి ఇంకా పర్మినెట్ లైసెన్స్ ఇవ్వలేదు.తాత్కాలిక లైసెన్స్‌లతో నడుస్తున్నాయి. రూరల్ పరిధిలోని దుకాణాలకు అర్బన్ ఏరియాకు వర్తించే రిటైల్ ఎక్సయిజ్ టాక్స్ ప్రకారం దుకాణానికి ఏడాదికి రూ.85లక్షలు వం తున వర్తింపచేసి అధికారులు డబ్బు కట్టిం చుకున్నారు.కానీ అర్బన్ ఏరియాకు వర్తించే జాతీయ, రాష్ట్ర రహదారుల ప్రక్కన దుకాణాలు పెట్టుకోవడానికి అనుమతివ్వలేదు. దీంతో తాము రిటైల్ ఎక్సయిజ్ టాక్స్ అర్బన్ ఏరియా ప్రకారమే కడుతున్నాం కాబట్టి తమకు కూడా జాతీయ, రాష్ట్ర రహదారుల ప్రక్కన దుకాణాలు పెట్టుకోవడానికి అనుమతివ్వాలని కోరుతూ కోర్టుకు వెళ్లారు. అర్బన్ ఏరియాలో దుకాణదారులు దూరం పరిధి విషయంలో కోర్టు కెళ్లారు.దీంతో మద్యం షాపుల వ్యవహారంలో ఇదో పెద్ద తలనొప్పిగా మారింది.



ఎక్సయిజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రతో చర్చిస్తున్న రాష్ట్ర లైసెన్స్‌దారుల అసోసియేషన్ నాయకులు

20 శాతం కమీషన్ ఇవ్వాలని మంత్రికి విన్నపం

కొవ్వూరు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : గెజిట్‌లో పొందుపర్చిన విధంగా (లిక్కర్) మద్యం షాపుల లైసెన్సుదారులకు 20 శాతం కమీషన్ అందించాలని ఎక్సయిజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్రను మద్యం షాపుల లైసెన్సుదారుల రాష్ట్ర అసోసియేషన్ నాయకులు కోరారు. రాజధాని అమరావతిలో మద్యం షాపుల లైసెన్సుదారుల రాష్ట్ర అసోసియేషన్ నాయకులు రాయల సుబ్బారావు, ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, పశ్చిమ గోదావరి జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు మంత్రి కొల్లు రవీంద్రను మర్యాద పూర్వకంగా కలిశారు. మద్యం షాపుల లైసెన్సుదారులకు 20 శాతం కమీషన్ అందజేస్తామని లిక్కర్ పాలసీ గెజిట్‌లో పొందుపర్చారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 3300 మద్యం షాపులకు 90 వేల దరఖాస్తులు వచ్చాయి. సరాసరిన ఒక్కొక్క షాపుకు రూ.60 లక్షలు ఖర్చు అయ్యిందన్నారు. ప్రస్తుతం లైసెన్సుదారులకు 10 శాతం మాత్రమే కమీషన్ అందజేస్తున్నారు. ఖర్చులు కూడా రావడం లేదని తెలిపారు. దీనికి తోడు 2వ విడత కిస్తీ మొదటి నెలకే కట్టించుకున్నారు. గతంలో కిస్తీ చెల్లించడం ఆలస్యమైతే వడ్డీ కట్టించుకునే వారని, ప్రస్తుతం వడ్డీతో పాటు పెనాల్టీ కట్టించుకుంటున్నారన్నారు.గెజిట్‌లో పొందుపర్చిన విధంగా 20 శాతం కమీషన్ అందించాలని కోరారు. కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కొఠారు వెంకట్రావు, నామాన పరమేష్ పాల్గొన్నారు.



మత్స్యకార మహిళకు సన్మానం





తీపర్రు ఫిషర్‌మెన్ సొసైటీ సభ్యులకు సన్మానం

మత్స్యకారులు ఎదగాలి

- జీవనోపాధి పెంచడమే లక్ష్యం
- మత్స్య సంపదకు మార్కెట్
- 35 లక్షల చేప పిల్లల విడుదల
- ఘనంగా మత్స్యకార దినోత్సవం
- కలెక్టర్ ప్రశాంతి

ధవళేశ్వరం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): మత్స్యకార కుటుంబాల జీవనోపాధిని పెంపొందించేందుకు ప్రభుత్వం అనేక పథకాలు రూపొందించిందని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు.ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో గురువారం ఉదయం కాటన్ బ్యారేజ్ సమీపంలో చేపపిల్లలను గోదావరిలో విడుదల చేసి మాట్లాడారు. మత్స్యకారుల జీవనప్రమాణాలు పెంపొందించే దిశగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆక్వా సంబంధిత పరిశ్రమలు, మత్స్య ఉత్పత్తుల ఎగుమతులపై దృష్టి సారించాలన్నారు. వేటాడిన మత్స్య సంపదకు మెరుగైన మార్కెట్ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ రోజు గోదావరిలో విడుదల చేసిన 35 లక్షల చేపపిల్లలు ఆరు నెలల్లో ఎదిగి గోదావరిలో మత్స్యసంపద సమృద్ధిగా లభ్యమవుతుందన్నారు. మత్స్యకారుల పిల్లలు మత్స్యఆధారిత పరిశ్రమల వైపు దృష్టి సారించాలన్నారు. విదేశాల్లో డ్రైఫిష్‌కు చాలా డిమాండ్ ఉందన్నారు.అందుబాటులో ఉన్న సోలార్ డ్రై టెక్నాలజీతో డ్రై ఫిష్ తయారు చేసి ఎగుమతి చేయాలన్నారు. జిల్లా మత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు మాట్లాడుతూ వాతావరణ మార్పులతో రోజురోజుకు తగ్గుతున్న మత్స్య సంపదను కాపాడుకోవాలన్నారు. అనంతరం పలువురు మత్స్యకారులను కలెక్టర్ ప్రశాంతి సన్మానించారు. రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజీలో ఎంఎస్‌సీ ఆక్వాకల్చర్ చదువుతూ చేప పిల్లల ఉత్పత్తి, పెంపకంపై శిక్షణ పొందిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తహశీల్దార్ పీవీకుమార్,అధికారులు పాల్గొన్నారు.



గోదారిలో చేప పిల్లలు విడుదల చేస్తున్న కలెక్టర్

తీపర్రుకు ఉత్తమ ఫిషరీస్ సొసైటీ అవార్డు

పెరవలి, నవంబరు21(ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఫిషరీస్ డే సందర్భంగా తీపర్రుకు చెందిన మత్స్యకార సొసైటీకి జిల్లాలో ఉత్తమ సొసైటీగా అవార్డు దక్కింది.ఈ మేరకు రాజమహేంద్రవరంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ప్రశాంతి సొసైటీ అధ్యక్షుడు మల్లాడి రాంబాబు, ఉపాధ్యక్షుడు ర్యాలీ శ్రీనివాస్‌లను సత్కరించారు. తీపర్రుకు చెందిన కూటమి నాయకులు కంటిపూడి సూర్యనారాయణ, సింహాద్రి సత్యనారాయణ, ప్రత్తిపాటి ప్రసాద్ కుమార్ అభినందించారు.

జీజీహెచ్‌లో అంకాలజీ యూనిట్ ప్రారంభం

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఆరోగ్యవంతమైన సమాజమే అందరి లక్ష్యం కావాలని రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధనాసుపత్రి (జీజీహెచ్) సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ సూర్యప్రభ అన్నారు. రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో గురువారం ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్ ప్రారంభించారు. డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ మార్గదర్శకాల్లో భాగంగా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ప్రభావవంతమైన సేవల ద్వారా భవిష్యత్‌లో కేన్సర్ ప్రభావాన్ని తగ్గించడానికి కృషి చేయడం జరుగుతున్నదన్నారు. డాక్టర్ ప్రశాంత్ సారెల్లా మాట్లాడుతూ కేన్సర్‌పై అవగాహన, మరణాలు తగ్గించడం ప్రాధాన్యతగా యూనిట్ పనిచేస్తుందని అన్నారు. గైనకాలజిస్ట్ డాక్టర్ శిరీష, రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ స్పందన, సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ సమీర, ఈఎన్‌టీ స్పెషలిస్ట్ డాక్టర్ రామరాజు, శస్త్రచికిత్స నిపుణురాలు డాక్టర్ ప్రగతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



జీజీహెచ్‌లో అంకాలజీ యూనిట్ ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ లక్ష్మీ సూర్యప్రభ

బడుగుల బతుకుల్లో షాక్!

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి మృతి

ప్రమాదాలు చెప్పి రావంటారు.. ఈ మూడు సంఘటనలే అందుకు నిదర్శనం.. ముగ్గురూ బడుగుజీవులే.. రెక్కాడితే కానీ డొక్కాడని బతుకులే.. గురువారం వారి పని వారు చేసుకుంటుండగా మృత్యువు ఎదురొచ్చింది.. వేర్వేరు ప్రాంతాల్లో విద్యుదాఘాతం ముగ్గురిని బలితీసుకుంది..మూడు కుటుంబాలకు షాక్ మిగిల్చింది.. దీంతో ఆయా కుటుంబాలు కన్నీటి పర్యంతమయ్యారు. ఇక మాకు దిక్కెవరంటూ రోధించారు..

కొబ్బరిమట్టతో కరెంట్ తీగలు పైకెత్తితే షాక్..

దేవరపల్లి,నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): కొబ్బరి మట్టతో విద్యుత్‌తీగలను పైకెత్తడానికి ప్రయత్నించగా షాక్ కొట్టి ఒక వ్యక్తి మృతి చెందాడు. దేవరపల్లి మండలం త్యాజంపూడి గ్రామానికి చెందిన యాదల దిలీప్‌కుమార్ (32) త్యాజంపూడి నుంచి దేవర పల్లి రైతులకు తన సొంత ట్రాక్టర్‌పై గురువారం గడ్డిని తరలిస్తు న్నాడు.యాదవోలు రోడ్డులో పొలంలోకి వెళుతుండగా విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ కనిపిం చాయి.విద్యుత్‌తీగలు గడ్డికి తగిలితే మం టలు చెలరేగే ప్రమాదం ఉందని గుర్తించి కొబ్బరి మట్టతో పైకి ఎత్తేందుకు ప్రయత్నించాడు. దీంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందినట్టు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గోపాలపురం ప్రభుత్వాసుపత్రికి తర లించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. మృతదేహాన్ని పట్టుకుని ఇక మాకు దిక్కెవరంటూ భార్యాపిల్లలు రోదించిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది.





ఆయిల్ ఫాం గెలలు కోసే కత్తి విద్యుత్ వైర్లపై పడి..

నల్లజర్ల, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి ఊపిరితీసింది. ఆయిల్ ఫాం గెలలు కోసే కత్తి ఆయువు తీసింది. నల్లజర్ల మండలం అయ్యవరం గ్రామానికి చెందిన సూరిబోయిన బుల్లి య్య ఆయిల్ ఫాం తోటలో అదే గ్రామానికి చెందిన కడారి వెంకటేశ్వరరావు(49) గురు వారం ఆయిల్ ఫాం గెలలు కోసేందుకు వెళ్లాడు. వెంకటేశ్వరరావు కాళ్ళకు డ్రిప్ వైర్లు తగిలి ముందుకు పడే క్రమంలో చేతిలో ఉన్న గెలలు కోసే ఇనుప గెడ కత్తి పైన ఉన్న 11కేవీ విద్యుత్ వైర్లపై పడింది. దీంతో విద్యుదాఘాతానికి గురై అక్కడిక్కడే మృతిచెందాడు.వెంకటేశ్వరరావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టానికి తాడేపల్లిగూ డెం తరలించినట్టు ఎస్ఐ సోమరాజు తెలిపారు



ఇనుప నిచ్చెన ఒరిగి.. విద్యుత్ వైర్లపై పడి..

ఉండ్రాజవరం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ వైరుకు నిచ్చెన తగిలి ఒక వ్యక్తి మృతిచెందాడు.కె.సావరం గ్రామంలోని టీచర్స్ కాలనీకి చెందిన మాదాసు నాగేంద్ర (35), నెక్కంటి పవన్ తణుకులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్నారు.గురువారం టీచర్స్ కాలనీ నుంచి తణుకు ఆసుపత్రికి ఇనుప నిచ్చెన సైకిల్‌పై తీసుకెళుతున్నారు. నిచ్చెన బరువుగా ఉండటంతో భుజంపైకి మార్చుకొంటుండగా నిచ్చెన ఒరిగి పక్కనే ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్‌కు తగిలింది. దీంతో విద్యుదాఘాతానికి గురై మాదాసు నాగేంద్ర అక్కడిక్కడే మృతిచెందాడు. పవన్‌కు స్వల్ప గాయాలయ్యాయి. మృతి చెందిన నాగేంద్రకు భార్య గాయత్రి, ఏడాదిన్నర పాప ఉన్నారు. చిరుద్యోగం చేసుకుని జీవనం సాగించే నాగేంద్ర మరణించడంతో భార్య గాయత్రి రోదన చూపరులను కంటతడిపెట్టించింది. కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు.


ఊడలతో విస్తరించిన ధనమ్మమర్రి

'కార్తీకం'లో సందర్శనీయ ప్రాంతం..
ధనమ్మమర్రి


భక్తులకు దర్శనమిచ్చే ధనమ్మ తల్లి

- సహపంక్తి భోజనాలకు ప్రతీతి
- కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ధనమ్మతల్లి
- గోదావరి వరద నుంచి రక్షించాలని ముడుపులు
- సంతాన ప్రాప్తికి పసుపు ఊయలలు.. భక్తుల విశ్వాసం
- కార్తీక మాసంలో విందు, వినోదాలకు నిలయం


విందు భోజనాల కోసం ఏర్పాటు చేసిన రేకులషెడ్

అదొక ఆహ్లాదకర ప్రాంతం.. సహపంక్తి భోజనాలకు ఎంతో ప్రసిద్ధిగాంచింది. అక్కడ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ధనమ్మ తల్లిగా ఉంది. గోదావరి వరద నుంచి రక్షించాలని ఆ మర్రిచెట్టు కు భక్తులు ముడుపులు, సంతాన ప్రాప్తికి పసుపు ఊయలలు కడతారు.. కార్తీకంలో విందు, వినోదాలకు నిలయంగా నిలుస్తోంది. అదే మన ధనమ్మమర్రి..!.. ఈ ప్రాంత ప్రత్యేకత గురించి తెలుసుకుందాం..


మర్రిచెట్టుకు కట్టిన ముడుపులు

కపిలేశ్వరపురం/(ఆంధ్రజ్యోతి):

గౌతమీ నదీతీరాన వెలసిన ధనమ్మతల్లి

భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా, ఆడపడుచులకు ఆరాధ్యదైవంగా నీరాజనాలు అందుకుంటున్న శ్రీధనమ్మతల్లి అమ్మవారికి ఎంతో చరిత్రఉంది. డాక్టర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం కేదార్లంక, వీధివారిలంక గ్రామాల మధ్య పావన గౌతమీ నదీతీరాన ఒక మర్రి చెట్టు ఉంది. ఈ చెట్టు కింద మూడు దశాబ్దాల క్రితం ధనమ్మతల్లి అమ్మవారు వెలిసిందని ప్రజల ప్రగాఢ నమ్మకం. ఆనాటినుంచి ఈప్రాంతం ధనమ్మమర్రిగా వాడుకలోకి వచ్చింది.

ఆదివారాల్లో సందర్శకుల తాకిడి

ధనమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు ఏటా వైశాఖ శుద్ధ ద్వాదశి నుంచి నిర్వహిస్తుంటారు. ఈ జాతరకు కపిలేశ్వరపురం వంశస్థులు అమ్మవారికి సారె, చీరలు పంపడం ఆనవాయితీగా మారింది. యాత్రికులు సమర్పించే కానుకలతోనే నిత్య ధూప, దీప నైవేద్యాలు, ఉత్సవ నిర్వహణ జరుగుతుంది. దివంగత మాజీ కేంద్రమంత్రి ఎస్‌బీపీబీకే సత్యనారాయణ రావు విందులకు వచ్చే సందర్శకుల కోసం మం చి నీటి సౌకర్యం, వంటశాలలు, నామమాత్రపు అద్దెతో వంటసామాగ్రి ఏర్పాటు చేయించారు. కార్తీకమాసంలో ధనమ్మమర్రి భక్తులతో కిటకిటలాడుతుంటుంది. ప్రతి ఆదివారం సందర్శకుల తాకిడి అధికంగా ఉంటుంది.

మర్రిచెట్టు ఊడలతో..

కపిలేశ్వరపురం జమిందారు దివంగత బలుసు బుచ్చి సర్వారాయుడు వంశానికి చెందిన లంక భూమిలో ఈ మర్రిచెట్టు ఊడలతో విస్తరించి ఉంది. యాంత్రికమైన జనజీవనానికి ఆటవిడుపునిచ్చే విందు, వినోదాలు కాగా వాటికి విడిదిగా ప్రత్యేక ఖ్యాతి నార్జించింది ఈ ధనమ్మమర్రి. ఈ ప్రాంతం ఒకప్పుడు భక్తిప్రపత్తులకు మాత్రమే ఆలవాలంగా ఉండగా ఇప్పుడు అన్నిరకాల విందు, వినోదాలకు నిలయంగా మారింది. ఈ మధ్య కాలంలో ఇక్కడ పలువురు ఆకతాయిలు తీరు ఒక్కోసారి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉండడంతో పలువురు ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ వరద గోదావరి నుంచి లంక పంటలను, బాలారిష్టాల నుంచి పిల్లలను రక్షించి పశుసంపద సమృద్ధిగా ఉండాలని అమ్మవారికి గ్రామస్థులతోపాటు యాత్రికులు ముడుపులు, మొక్కుబడులు చెల్లిస్తుంటారు. సంతాన ప్రాప్తి కలిగించమని పసుపు ఊయలలు కడతారు. బంధుగణాలతో సహపంక్తి భోజనాలు చేస్తుండడం అనాదిగా సాగుతోంది. అమ్మవారిని దర్శించడానికి లంక గ్రామాలతోపాటు పరిసర మండలాలైన కొత్తపేట, రావులపాలెం, కపిలేశ్వరపురం, మండపేట, సుదూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు వస్తుంటారు.


రాయవరంలో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు (ఫైల్)

క్రీడా కోటా..
ఇకపై 3%

క్రీడల్లో రాణిస్తే చాలు.. మంచి అవకాశాలు లభించనున్నాయి. కూటమి ప్రభుత్వం ఉద్యోగాల్లో క్రీడా కోటాను 3శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గతంలో 2శాతంగా ఉన్న ఈ కోటాను ఇప్పుడు 1శాతం పెంచడంతో 3శాతానికి పెరిగింది. దీంతో క్రీడారంగంలో రాణించే వారికి మేలు జరగనుంది. దీనివల్ల క్షేత్రస్థాయిలో క్రీడా పోటీలకు హాజరయ్యేవారికి మంచి అవకాశాలు లభించనున్నాయి. ఈ నిర్ణయంపై క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- 1శాతం పెంచిన కూటమి ప్రభుత్వం
- క్రీడాకారులకు ప్రోత్సాహం
- ప్రభుత్వ ఉద్యోగాలకు సులువైన మార్గం
- క్రీడాకారుల్లో హర్షాతిరేకాలు

రాయవరం, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాలనుంచి అనేకమంది క్రీడాకారులు క్రీడల్లో రాణిస్తున్నారు. రాష్ట్ర జాతీయస్థాయికి ఎంపికవుతూ.. కొందరు అంతర్జాతీయ స్థాయిలోను సత్తాచాటుతున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సైతం క్రీడకారులను క్రీడల్లో ప్రోత్సహిస్తున్నారు. నగరాలతోపాటు గ్రామీణప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులు వారిలో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి జాతీయ, అంతర్జాతీయస్థాయిలో వారిని తీర్చిదిద్దాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. వైసీపీ హయాంలో కనీస సౌకర్యాలు కల్పించపోవడంతో క్రీడాకారులకు ప్రోత్సాహాలు లేకపోయాయి. కూటమి ప్రభుత్వం తిరిగి క్రీడలకు పూర్వవైభవం కల్పించి క్రీడాకారులను ప్రోత్సాహం అందజేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్యోగాల్లో క్రీడాకారుల కోటాను పెంచడంతో క్రీడలు మరింత అభివృద్ధి చెందడంతోపాటు క్రీడాకారులు అన్నిస్థాయిల్లోను రాణించడానికి ఎంతగానో ఉపకరిస్తుందని అభిప్రాయం వ్యక్తమౌతోంది. ఇప్పటివరకు క్రీడాకారులకు ఉద్యోగాల్లో ఉన్న రెండు శాతం ఉన్న క్రీడాకోటాను 3శాతానికి పెంచారు. గ్రామీణప్రాంతాల్లో అనేకమంది విద్యార్థులు ఇటీవల క్రీడల్లో రాణిస్తున్నారు. వాలీబాల్, క్రికెట్, ఖోఖో, కబడ్డీ, టెన్నిస్, అథ్లెటిక్స్, బాల్ బ్యాడ్మింటన్, యోగా, చెస్ వంటి క్రీడల్లో తమ సత్తా చాటుతున్నారు. పాఠశాలల్లో పీఈటీల ద్వారా శిక్షణ పొంది తమలోని నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నూతన క్రీడా విధానంతో క్రీడలకు పూర్వ వైభవం వస్తుందని పలువురు క్రీడా నిపుణులు భావిస్తున్నారు.

మాకు మరింత ఉత్సాహాన్నిచ్చింది



చదువుతోపాటు క్రీడల్లో ఆసక్తి చూపుతూ క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులకు చంద్రబాబు ప్రభుత్వం పెంచిన 3శాతం కోటాతో మాకు క్రీడల్లో మరింత రాణించాలనే ఉత్సాహం కలుగుతోంది.

-కాకి రమ్యశ్రీ, బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



క్రీడల్లో 3శాతం కోటాను ప్రతి క్రీడాకారుడు సద్వినియోగం చేసుకోవాలి. ఈ నిర్ణయంతో పాఠశాలస్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులను తీర్చిదిద్దడానికి మరింత అవకాశం కలిగింది.

-కృష్ణప్రసాద్, పీఈటీ వెదురుపాక(రాయవరం)

ముగిసిన నామినేషన్ల ఉపసంహరణలు

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో ఐదుగురు అభ్యర్థులు
- వచ్చేనెల 5న పోలింగ్.. 9న ఓట్ల లెక్కింపు

కలెక్టరేట్(కాకినాడ), నవంబరు 21(ఆంధ్రజ్యోతి): ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణలు గురువారం ముగిశాయి. ఒకే ఒక్క అభ్యర్థి నామినేషన్ ఉపసంహరణ చేసుకోగా ఎన్నికలబరిలో ఐదుగురు అభ్యర్థులు నిలిచారు. ఎన్నికల బరిలో నిలిచినవారిలో బుర్రా గోపీమూర్తి, గంథం నారాయణ రావు, నామన వెంకటలక్ష్మి, కవల నాగేశ్వరరావు, పులుగు దీపక్ ఉన్నారు. ఇకనుంచి వీరు ఎన్నికల ప్రచారంలో నిమగ్నమవ్వనున్నారు. వచ్చేనెల 5న పోలింగ్ జరగనుంది. 9న కౌంటింగ్ జరగనుంది. దీనికి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తుంది. మొత్తంగా 16,316మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. దీనిలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో 614మంది, తూర్పుగోదావరి జిల్లాలో 2893మంది , ఏలూరు జిల్లాలో 2605మంది, కాకినాడ జిల్లాలో 3333 మంది, కోనసీమ జిల్లాలో 3209మంది, పశ్చిమ గోదావరి జిల్లాలో 3662మంది ఓటర్లు ఉన్నారు. ఆరు జిల్లాల పరిధిలో 116 పోలింగ్ కేంద్రాలు ఉండగా, దీనిలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో 12, తూర్పుగోదావరి జిల్లాలో 20, ఏలూరు జిల్లాలో 20, కాకినాడ జిల్లాలో 22, కోనసీమ జిల్లాలో 22, పశ్చిమగోదావరి జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

బోగన్‌విలియా... అందాలు!

కడియం, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): పూలు అన్నా.. మొక్కలు అన్నా అందరికీ ఇష్టమే. అటువంటి మొక్కల పుట్టినిల్లు కడియం. కడియం నర్సరీల్లో వివిధ రకాల మొక్కలు మనకు లభ్యమవుతాయి. మనకు ఫొటోల్లో కనిపిస్తున్నవి బోగన్‌విలియా.. వీటినే కాగితం పూలు అని కూడా అంటారు. ఇంటిముందు, లాండ్ స్కేపింగ్‌లో అలంకరణకు ఎక్కువగా వీటిని వాడుతుంటారు. ఇనుప ఊచలను వివిధ ఆకృతుల్లో తయారు చేసి ఈ మొక్కలకు వాటిపై పాకిస్తూ తీర్చిదిద్దుతారు. ప్రస్తుతం సుందరీకరణలో వీటికి డిమాండ్ ఎక్కువగా ఉంది. ఈ బోగన్‌విలియా పూలమొక్కలు ఎరుపు, తెలుపు, పసుపు, నీలం, వైలట్ వంటి రంగుల్లో విడివిడిగా పలు రంగుల కలిసి ఒకే మొక్కగా కడియం నర్సరీల్లో ఇలా కొలువుతీరి ఉన్నాయి.



తూర్పుగోదావరి జిల్లాలోని కడియం నర్సరీల్లో రకరకాల రంగుల్లో కనువిందు చేస్తున్న బోగన్‌విలియా మొక్కలు.. అదేనండీ.. కాగితం పూల మొక్కలు

సాఫ్ట్‌బాల్ పోటీలకు పెద్దాపురప్పాడు విద్యార్థుల ఎంపిక


ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం, పీడీ

కరప, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు కాకినాడ జిల్లా కరప మండలం పెద్దాపురప్పాడు హైస్కూల్‌కు చెందిన పలువురు విద్యార్థులు ఎంపికైనట్టు హెచ్‌ఎం ఎస్‌ఎస్‌ఎస్‌ఎస్ శ్రీనివాస్, పీడీ టీవీవీఎస్‌వీ ప్రసాద్ తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం జి.వేమవరం హైస్కూల్ క్రీడాప్రాంగణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియ జరిగిందని గురువారం వారు తెలిపారు. అండర్-14 విభాగంలో బాలురజట్టుకు పాఠశాలనుంచి ఎన్.నాగేంద్ర, బి.అంజనీకుమార్, బాలికల జట్టుకు సీహెచ్.విజయలక్ష్మి, కె.అనురాధ ఎంపికయ్యారన్నారు. చిత్తూరుజిల్లా అరకొండలో ఈనెల 22వ తేదీ నుంచి జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్ల తరపున వీరు ప్రాతినిథ్యం వహిస్తారన్నారు. అండర్-17 విభాగంలో బాలుర జట్టుకు వై.సుధీర్, డి.సూర్యవెంకటమణికంఠ, జి.వీరమణికుమార్, బాలికల జట్టుకు కె.సంధ్యారాణి ఎంపికయ్యారన్నారు. అనంతపురంలో ఈనెల 23 నుంచి జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్ల నుంచి వీరు బరిలోకి దిగుతారని వివరించారు. క్రీడాకారులను, పాఠశాల పీడీ ప్రసాద్‌లను హెచ్‌ఎంతోపాటు సర్పంచ్ బిరుదా సరస్వతి, ఉపసర్పంచ్ శ్రీనివాసఅప్పారావు, విద్యాకమిటీ ఛైర్మన్ యాళ్ల నాగబాబు అభినందించారు.

పీసా చట్టం అమలుపై ముగిసిన శిక్షణ


సర్టిఫికెట్లు పొందుతున్న శిక్షణార్థులు

సామర్లకోట, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రం ఆవరణలో రెండురోజులుగా నిర్వహిస్తున్న గిరిజన ప్రాంతాల్లో పీసా చట్టం అమలుపై ప్రభుత్వం నిర్దేశించిన మేరకు చట్టం అమలులో నిష్ణాతులు ఇచ్చిన శిక్షణ తరగతులు గురువారంతో ముగిశాయి. ప్రిన్సిపాల్ జె.వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణా తరగతుల్లో వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ మాట్లాడుతూ పీసా చట్టం 1996లో కేంద్రప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ చట్టాన్ని అమలు చేసేందుకు గ్రామ పరిపాలనా వ్యవస్థలో ఈచట్టం ఆవశ్యకతను సమగ్రంగా వివరించారు. కార్యక్రమంలో జేడీలు రమణ, రామనాథం మాట్లాడుతూ పీసా చట్టం అమలుకు పంచాయతీరాజ్‌శాఖ, గిరిజనశాఖ, జీసీసీ, ఎక్సైజ్‌శాఖ, పోలీసుశాఖలు భాగస్వాములు కావాలన్నారు. ఫ్యాకల్టీలు సీతారామారావు, వి.ప్రసాద్, కేఆర్ నీహారిక, బి.ఆంజనేయులు, డీఆర్‌ఎల్ పద్మరాజు ప్రసంగించారు. శిక్షణార్థులకు సర్టిఫికెట్లు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

'బాలికల సంరక్షణకు అందరూ భాగస్వాములవ్వాలి'

- ఏపీ బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు టి.ఆదిలక్ష్మి

సామర్లకోట, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): బాలికల సంరక్షణకు సమాజంలో అందరూ భాగస్వాములవ్వాలని, ఇందుకు చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీ బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు టి.ఆదిలక్ష్మి అన్నారు. సామర్లకోట టీటీడీసీ ఆవరణలో గురువారం కిశోర వికాసం పేరిట కాకినాడ జిల్లాస్థాయి శిక్షకుల శిక్షణా కార్యక్రమాన్ని పీడీ శ్రీరమణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఐసీడీఎస్ కాకినాడ జిల్లా పీడీ కె.ప్రవీణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు టి.ఆదిలక్ష్మి మాట్లాడారు. కిశోరబాలికల సంరక్షణకు ఆరుశాఖలను మిళితం చేశారని, ఇందుకు జిల్లాస్థాయి రీసోర్సు గ్రూపుల ద్వారా మండల రీసోర్సుగ్రూప్‌లకు శిక్షణ ఇవ్వాల్సి ఉందన్నారు. పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లని బాలికలను గ్రూపులుగా మహిళా పోలీసు, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లుగా ఏర్పాటు చేయాలని సూచించారు. కిశోర బాలికా వికాసం కార్యక్రమానికి సంబంధించి నవంబరు 30లోగా విలేజ్ రీసోర్సు గ్రూపులకు మండల రీసోర్సు శిక్షణలు పూర్తి చేయాలన్నారు. డీఆర్డీఏ ఇన్‌చార్జి పీడీ శ్రీరమణి మాట్లాడుతూ కిశోర వికాసం కోసం ఏర్పాటు చేసిన గ్రూపులు ప్రతి 15రోజులకు ఒకసారి(రెండో, నాలుగో శనివారాల్లో) అంగన్‌వాడీ కేంద్రాల్లో సమావేశం అవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ ప్రవీణ మాట్లాడుతూ లింగవివక్షత, సంపూర్ణ ఆహారం-ఆరోగ్యం, నాణ్యమైన విద్య, వ్యక్తిగత రుతుస్రావ పరిశుభ్రత, లైంగిక వేధింపులనుంచి రక్షణ, బాల్యవివాహాలను అరికట్టడం, మానవ అక్రమ రవాణా, ఆత్మరక్షణ, నైపుణ్యం ఉపాధి వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, సీఐ అంకబాబు, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ వెంకట్, శ్రీనివాస్‌లు ప్రసంగించారు. పడాల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి సూర్య ప్రసాదరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య ప్రసంగించారు. బాలలకు ఆపద సమయంలో 1098, 112 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ ద్వారా సమాచారాన్ని అందించి రక్షణ పొందవచ్చని చారిటబుల్ ట్రస్ట్ తరపున చిరంజీవి విజయలక్ష్మి పప్పెట్‌లతో కూడిన సందేశాన్నిచ్చారు. శిక్షణ తరగతుల్లో పలు ఐసీడీఎస్ ప్రాజెక్టుల సీడీపీవోలు ఉషా, దుర్గాదేవి, శ్రీలలిత, మెప్మా అధికారులు పాల్గొన్నారు.

అసంపూర్తి భవనాలు పూర్తికి చర్యలు

- వచ్చేనెల 6నుంచి ఇంటర్మీడియట్‌కు రెండు పూటలా తరగతులు
- విద్యాశాఖ ఆర్‌జేడీ శారద


ఆర్‌జేడీ శారదను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ కేశవరావు

పిఠాపురం, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కళాశాలలో అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆర్‌జేడీ ఐ.శారద తెలిపారు. గురువారం ఆమె కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలోని ఆర్‌ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో బోధన జరుగుతున్న తీరు, ఇతర సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాలలో నాబార్డు ద్వారా చేపట్టిన కళాశాల భవనాలు మధ్యలో నిలిచిపోయిన విషయాన్ని ప్రిన్సిపాల్ కేశవరావు, కళాశాల పీటీఏ ఛైర్మన్ విజయకుమార్ తదితరులు ఆర్‌జేడీ దృష్టికి తీసుకువచ్చారు. దీనితో ఆమె అక్కడినుంచే ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృతికాశుక్లాతో ఫోన్‌లో మాట్లాడారు. కళాశాల ఎక్యులేటెడ్ ఫీ ఫండ్ నుంచి రూ.30.5లక్షలతో అసంపూర్తిగా ఉన్న భవనాలు పూర్తి చేయించేందుకు డైరెక్టర్‌తో అంగీకరింప చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాలు పూర్తయినందున త్వరితగతిన సొంత భవనాల్లోకి వెళ్లాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఇంటర్మీడియట్ తరగతులను డిసెంబరు 6వ తేది నుంచి రెండు పూటలా తరగతుల నిర్వహణకు ఉత్తర్వులు ఇస్తామని తెలిపారు. అనంతరం ఆర్‌జేడీని ప్రిన్సిపాల్ తదితరులు సత్కరించారు.

108 శివలింగాలతో 25న పాదగయలో లక్షార్చన

పిఠాపురం, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురంలోని పాదగయ క్షేత్రంలో రాజరాజేశ్వరీ సమేత ఉమాకుక్కుటేశ్వరస్వామి సన్నిధిలో ఈనెల 25వతేదీ రాత్రి 108 శివలింగాలతో లక్షార్చనపూజ నిర్వహించనున్నారు. ఘనాపాఠి ద్విభాష్యం సుబ్రహ్మణ్యశర్మ ఆధ్వర్యంలో జరిగే ఈ పూజా కార్యక్రమాల్లో భాగంగా పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు జరుగుతాయని శివస్వాముల భక్త బృందం సభ్యులు తెలిపారు. శివస్వాములతోపాటు అయ్యప్ప, దత్తస్వాములు, ఇతర మాలదారులు ఈ పూజల్లో పాల్గొనాలని వారు కోరారు.

అంతర్వేదిలో దేవదాయశాఖ డిప్యూటీ కమిషనర్ పూజలు


రమేష్‌బాబుకు స్వామి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

అంతర్వేది, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): అంతర్వేదిలో కొలువై ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి దేవదాయ, ధర్మదాయశాఖ కాకినాడ డిప్యూటీ కమిషనర్ డీవీవీ రమేష్‌బాబు గురువారం విచ్చేశారు. ఆయనకు ఆలయ ఏసీ, అర్చకులు ఘనస్వాగతం పలికారు. స్వామివారి అంతరాలయంలో దర్శనం నిర్వహించి వేదపండితులతో మహదాశీర్వచనం జరిపించారు. వారికి స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను ఏసీ సత్యనారాయణ అందించారు.



రమణ దీక్షితులును సత్కరిస్తున్న పోలరాజు

శివాంజనేయ నర్సరీని సందర్శించిన రమణ దీక్షితులు

కడియం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి):
తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం కడియపులంకలోని శివాంజనేయ నర్సరీని తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ప్రధానార్చకుడు రమణ దీక్షితులు గురువారం సందర్శించారు. ఆయనకు నర్సరీ అధినేత, నర్సరీ సంఘం అధ్యక్షుడు మల్లు పోలరాజు మొక్క అందజేసి స్వాగతించి సత్కరించారు. రమణ దీక్షితులు నర్సరీలో వివిధ రకాల మొక్కలను చూసి సంతోషం వ్యక్తం చేశారు. కొన్ని రకాల ఆయుర్వేద మొక్కల గురించి అడిగారు. బోన్సాయ్ మొక్కలను చూసి అబ్బురపడ్డారు.



హుండీల్లో వచ్చిన కానుకలను లెక్కిస్తున్న దృశ్యం

సిద్ధి వినాయకుని హుండీల ఆదాయం రూ.29.70 లక్షలు


అయినవిల్లి, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి):
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో హుండీలను గ్రేడ్-1 పర్యవేక్షణాధికారి ఎం.రాధాకృష్ణ ఆధ్వర్యంలో గురువారం తెరిచి లెక్కించారు. ప్రధాన హుండీల ద్వారా రూ.28,57,346, అన్నప్రసాద హుండీ ద్వారా రూ.1,13,365.. మొత్తం రూ.29.70 లక్షలు వచ్చిందన్నారు. బంగారం 7 గ్రాములు, వెండి 743 గ్రాములు, 19 విదేశీ కరెన్సీ లభించాయని ఆలయ సహాయ కమిషనరు, ఈవో ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు. లెక్కింపులో అర్చకులు, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



స్వామీజీకి చిత్రపటం అందజేస్తున్న సహాయ కమిషనర్ సత్యనారాయణ

లక్ష్మీనరసింహుని సన్నిధిలో మేల్కొట క్షేత్రాధిపతి

అంతర్వేది, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేదిలో కొలువైయున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి కర్ణాటక రాష్ట్రం మేల్కొట క్షేత్రాధిపతి త్రిదండి శఠగోపమునిరామరాజ్ జీయర్‌స్వామి గురువారం విచ్చేశారు. ఆయనకు ఆలయసహాయ కమిషనర్ వి.సత్యనారాయణ, స్థానాచార్యులు రామరంగాచార్యులు స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు మహదాశీర్వచనం ఇచ్చారు. ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటాన్ని జీయర్‌స్వామికి అందించారు.



పోలీస్ గెటప్‌లో ఉన్న ఫొటోతో వచ్చిన వాట్సాప్ కాల్

కరప తరహాలో ఘరానా మోసం

మీ కుమార్తెను అరెస్ట్ చేశామంటూ వాట్సాప్ కాల్‌తో బెదిరింపు

తండ్రి గట్టిగా ప్రతిఘటించడంతో తోక ముడిచిన సైబర్ మోసగాడు

పి.గన్నవరం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కరప గ్రామంలో సైబర్ ఘటన జరిగి రెండు రోజులు గడవక ముందే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరంలో అదే తరహాలో అదే పోలీస్ యూనిఫామ్‌లో ఉన్న ఫొటోతో వాట్సాప్ కాల్ ద్వారా..... మీ కుమార్తెను అరెస్ట్ చేశామని తండ్రి మొబైల్‌కు ఫోన్ చేసి బెదిరించాడు ఓ సైబర్ మోసగాడు. వివరాలు ఇలా ఉన్నాయి... గన్నవరం గ్రామానికి చెందిన బోరుసు చంద్రశేఖర్ దంపతులు హైదరాబాద్‌లో ఒక వివాహ వేడుకకు హాజరై గురువారం ఉదయం ఇంటికి వచ్చారు. ఈ క్రమంలో ఉదయం 9.45 గంటల సమయంలో పోలీస్ యూనిఫామ్, వెనుక పోలీస్ స్టేషన్ సెటప్‌తో కూడిన ఫొటోతో చంద్రశేఖర్‌కు వాట్సాప్ కాల్ వచ్చింది. మొదటిసారి తియ్యకపోవడంతో మళ్లీ కాల్ వచ్చింది. ఫోన్ తియ్యగానే క్రైమ్ బ్రాంచ్ నుంచి సీబీఐ అధికారిని మాట్లాడుతున్నానని చెప్పాడు. రాజమహేంద్రవరంలో డెంటల్ కాలేజీలో పీజీ చేస్తున్న ఆయన కుమార్తె పేరు చెప్పి అరెస్ట్ చేశామని, ప్రస్తుతం మా వద్ద ఉందని సైబర్ మోసగాడు చెప్పాడు. దీంతో కంగుతున్న చంద్రశేఖర్ ఇదేంటి గంట క్రితమే కుమార్తెతో మాట్లాడాను కదా అప్పుడే అరెస్ట్ అంటున్నారేంటి అనుకుని ఒక్క క్షణం దిగ్భ్రాంతికి గురై అనంతరం ఫోన్‌లో గట్టిగా ప్రతిఘటించాడు. దీంతో ఆ సైబర్ మోసగాడు ఫోన్ కట్ చేసి తోక ముడిచాడు. కాగా వీరిద్దరి మధ్య సంభాషణ ఇంగ్లీషులోనే జరిగింది. ఈ రకమైన ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీసులు చెప్తున్నారు. తొందరపడి నిర్ణయం తీసుకుంటే ఇబ్బందిపడతారని హెచ్చరిస్తున్నారు.

భావనారాయణస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు

హర్షవర్ధన్

సర్పవరం జంక్షన్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): రాజ్యలక్ష్మీ సమేత భావనారాయణ స్వామిని ఐఏఎస్ అధికారి, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు హర్షవర్ధన్ గురువారం సాయంత్రం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానార్చకుడు ఆలయ లాంచనాలతో స్వాగతం పలికి ఆశీర్వదించారు. ఆలయంలోని పలు పురాతన ప్రాంతాలను సందర్శించారు. ఆలయ విశిష్టత, చరిత్రను అధికారులు వివరించారు. ప్రసాదం, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.



గిరిజన రైతులతో కలిసి కోసిన పత్తిని చూపిస్తున్న విదేశీ శాస్త్రవేత్తలు

మన్యంలో నెదర్లాండ్స్ శాస్త్రవేత్తలు

ప్రకృతి వ్యవసాయంపై పరిశోధన

చిన్నయపాలెంలో పత్తి సాగు పరిశీలన

రాజవొమ్మంగి, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయ సాగుపై పరిశోధన చేస్తున్న నెదర్లాండ్స్ దేశానికి చెందిన అవన్స్ యూనివర్సిటీ శాస్త్రవేతల బృందం గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో పర్యటించింది. చిన్నయపాలెం గ్రామంలో రాడీస్ సంస్థ ప్రోత్సాహంతో ప్రకృతి వ్యవసాయం ద్వారా గిరిజన రైతు గూడెం బాలమ్మ సాగు చేస్తున్న పత్తి పంటను శాస్త్రవేత్తలు కరిన్ జసీన్, తహసీమార్క్, టిమీర్ మన్స్, ఎల్స్‌డిరిద్దర్ పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయాన్ని పెంచేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తున్నామని రాడీస్ సంస్థ వ్యవస్థాపకుడు అనిల్‌కుమార్ శాస్త్రవేత్తల బృందానికి వివరించారు. ఒకే పంటపై ఆధారపడకుండా పత్తి సాగు చేసే ఎకరంలోనే అంతర పంటలుగా బొబ్బర్లు, కందులు, చోళ్లు పండించడంపై శాస్త్రవేత్తలు ప్రత్యేక ఆసక్తి కనబర్చారు. పంటలకు చీడపురుగులు పట్టకుండా పొలం చుట్టూ వేసిన ఆముదం మొక్కలను పరిశీలించారు. గిరిజన రైతులతో కలిసి పత్తిని తీశారు.



సత్యదీక్షాపరుల ఇరుముడి సమర్పణకు ఏర్పాటుచేసిన హోమ గుండం

నేడు రత్నగిరిపై సత్య అనుగ్రహ పూజ

రేపు సత్య దీక్షల విరమణకు ఏర్పాట్లు పూర్తి

సత్యదీక్షాపరులందరికీ ఉచిత సామూహిక సత్యనారాయణ వ్రతాలు

అన్నవరం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): రత్నగిరివాసుడైన సత్యదేవుని సన్నిధిలో శుక్రవారం సాయంత్రం ఆరు గంటలకు సత్య అనుగ్రహ (పడి) పూజ నిర్వహణకు అధికారులు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సత్యదేవుని వార్షిక కల్యాణ మండపంలో నిర్వహించే పూజలో సత్యదీక్షాపరులు, అయ్యప్పమాలధారులు పాల్గొననున్నారు. స్వాములంతా కల్యాణ వేదిక ఎదురుగా కూర్చునేందుకు బారికేడ్లు, క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఆరు గంటలకు ప్రారంభమయ్యే పడి పూజ రాత్రి 10.30 వరకు జరుగుతుంది. దీక్షాపరులందరికీ దేవస్థానం ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. శనివారం సత్యదీక్షల విరమణకు సంబంధించి పనులు వేగవంతమయ్యాయి. గిరిజన ప్రాంతంలో పవనగిరి స్వామీజీ ఆధ్వర్యంలో దీక్షలు చేపట్టిన వారు, సత్యదీక్ష ప్రచారకర్త కృష్ణబాబు ఆధ్వర్యంలో దీక్ష తీసుకున్న వారు శుక్రవారం రాత్రి అన్నవరం చేరుకుంటారు. సత్యదీక్షాపరులు అందరూ వార్షిక కల్యాణ మండపంలో ఇరుముడులు సమర్పించాలి. దీనికి సంబంధించి కల్యాణ వేదికను అనుకుని ప్రత్యేక హోమ గుండం ఏర్పాటు చేశారు. సత్యదీక్షలు విరమించే అందరికీ సత్యనారాయణ స్వామి ఉచిత సామూహిక వ్రతాల నిర్వహణకు ప్రత్యేకంగా రెండు వ్రత మండపాలను అందుబాటులో ఉంచినట్టు ఆలయ సహాయ కమిషనరు సీహెచ్ రామ్మోహనరావు చెప్పారు.

ఇద్దరు దారి దోపిడీ దొంగల అరెస్టు

31.5 గ్రాముల బంగారపు వస్తువులు, ఐదు వేల నగదు స్వాధీనం



అరెస్టు చేసిన నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఏలూరు డీఎస్పీ శ్రావణ్‌కుమార్

ఏలూరు క్రైం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపై రాత్రి వేళ దారిదోపిడీకి పాల్పడుతున్న ఇద్దరు దొంగలను అరెస్టు చేశామని ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్ చెప్పారు. డీఎస్పీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ నేరస్తుల వివరాలను ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో డీఎస్పీతో పాటు భీమడోలు సీఐ యుజే విల్సన్, ద్వారకాతిరుమల ఎస్ఐ పి.సుధీర్ పాల్గొన్నారు. డీఎస్పీ మాట్లాడుతూ దేవరపల్లి మండలం చిన్నాయిగూడెం గ్రామానికి చెందిన ఆలూరి శాంతకుమార్ ఈ ఏడాది ఏప్రిల్ 25వ తేదీ రాత్రి భీమడోలులో ఉన్న తన భార్య వద్దకు మోటారు సైకిల్‌పై వస్తున్నాడు. మార్గమధ్యంలో ద్వారకాతిరుమల మండలం కప్పలగుంట గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై గల ఒక కల్వర్టు వద్ద ఆగాడు. అక్కడ పొలాల్లో దాగి ఉన్న ఇద్దరు యువకులు అకస్మాత్తుగా దాడి చేసి 10 వేల రూపాయల నగదు, సెల్‌ఫోన్, బంగారపు ఉంగరాలను లాక్కొని అతని కాళ్లు, చేతులు కట్టి చెట్ల పొదల్లో పడవేసి పారిపోయారు. ఈ సంఘటనపై ద్వారకా తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించారు. ఈ దోపిడీకి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వారి నుంచి ఐదు వేల రూపాయల నగదు ఒక బంగారపు ఉంగరం, టార్చిలైట్, ఈ నేరానికి ఉపయోగించిన ఆటోను సీజ్ చేశారు. అరెస్టు అయిన నిందితులు రాజమహేంద్రవరం కొంతమూరులోని జంగాలకాలనీకి చెందిన మానిపాటి విజయ్‌కుమార్ (24) రాజమహేంద్రవరంలోని చింతల నామవరానికి చెందిన రామిరెడ్డి త్రిమూర్తులును అరెస్టు చేశామన్నారు. మానిపాటి విజయ్ కుమార్ అనేక దోపిడీలు, దొంగతనాలకు పాల్పడ్డాడని తెలిపారు. పోలీసులు అరెస్టు చేసిన ఇద్దరు నిందితుల నుంచి 31.500 గ్రాముల బంగారం (ఏడు ఉంగరాలు, రెండు గొలుసులు) ఒక టార్చిలైటు, ఐదు వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అరెస్టు చేసిన పోలీసుల్ని ఎస్పీ అభినందించారు.



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ తిలక్

దుబాయ్ వెళ్లి అప్పులపాలు... తీర్చేందుకు చోరీల బాట

తొలి చోరీ సక్సెస్ కావడంతో మరో చోరీకి యత్నం

నిడదవోలు పోలీసుల నిఘా.. ముగ్గురి అరెస్టు

నిడదవోలు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాలకు చెందిన ఇద్దరు అప్పులు చేసి దుబాయ్ వెళ్లారు... అక్కడ కలిశారు... ఒకరి కష్టాలు ఒకరికి చెప్పుకుని స్నేహితులుగా మారారు.. ఇండియా వచ్చాక ఆ అప్పులు తీర్చుకునేందుకు దొంగతనాలకు తెరలేపారు. వృద్ధురాలిపై దాడి చేసి బంగారం చోరీ చేసిన కేసులో పోలీసులకు చిక్కి జైలుకెళ్లారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన చెల్లుబోయిన సత్యనారాయణ, తూర్పు గోదావరి జిల్లా పెరవలి మండలానికి చెందిన పాకా వీరాస్వామి అప్పులు చేసి దుబాయ్ వెళ్లారు. అక్కడ ఇద్దరూ ఒకే రూమ్‌లో కలిసి ఉండేవారు. దీంతో స్నేహితులయ్యారు. దుబాయ్‌లో వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో ఇటీవల తిరిగి ఇండియాకు వచ్చేశారు.. అయితే అప్పులు తీర్చే మార్గం కానరాలేదు. మరోవైపు చెడు వ్యసనాలు.. దీంతో పాకా వీరాస్వామి ఉల్లిపాయల వ్యాపారం మొదలెట్టారు. ఈ నెల 6వ తేదీన నిడదవోలు గాంధీనగర్‌లో ఒక వృద్ధురాలు ఒంటరిగా నివసించడం గమనిం చాడు. ఈ విషయం స్నేహితుడు సత్యనారా యణకు చెప్పాడు. వృద్ధురాలిపై దాడి చేసి బంగారం ఎత్తుకుపోయేలా ప్లాన్ వేశారు. ఇందుకు పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండ లానికి చెందిన మరో స్నేహితుడు సమ్మింగి సన్యాసిరావు సహాయం తీసుకున్నారు. ఒంట రిగా ఉంటున్న వృద్ధురాలు నూలి అన్నపూర్ణమ్మ పై ఈ నెల 8వ తేదీన దాడి చేసి బంగారం దోచుకుపోయారు. ఇది సక్సెస్ కావడంతో బుధవారం మళ్లీ మరో నేరం చేయడానికి ప్రణాళిక వేసేందుకు నిడదవోలు రాగా పోలీసుల నిఘా ఉంచి పట్టుకున్నారు. చోరీ చేసిన బంగారాన్ని సీఐ తిలక్, ఎస్ఐ శోభన్‌కుమార్ రికవరీ చేశారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి గురువారం కోర్టులో హాజరుపరిచారు.

అన్నవరం దేవస్థానంలో నిత్య హరినామ సంకీర్తనలు ఏర్పాటు చేయాలి

అన్నవరం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): టీటీడీ మాదిరిగా అన్నవరం దేవస్థానంలో నిత్య హరినామ సంకీర్తనల ఏర్పాటుకు అవకాశం కల్పించాలని కాకినాడ జిల్లా భజన కళాకారుల సంఘం కన్వీనర్ సాన నూకరాజు డిమాండ్ చేశారు. ప్రతి నిత్యం నాలుగు భజన బృందాలకు అవకాశం కల్పించి వారికి టీఏ, డీఏలతో పాటు గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. అంతకు ముందు అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకర స్వామీజీ ఆధ్వర్యంలో సుమారు 100 మంది ఆధ్యాత్మిక భజన సమ్మేళనం నిర్వహించి డిసెంబరు 11న జరిగే గీతా జయంతికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్వామి నిర్భయానంద గురూజీ పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న భజన సమ్మేళన బృందం సభ్యులు

సత్యదేవ నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

రత్నగిరిపై ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సత్యదేవ నిత్యాన్నదాన పథకానికి గురువారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేటకు చెందిన పుట్టా గనిరాజు రూ.1,01,116 విరాళంగా సమర్పించారు. ఈ మొత్తాన్ని ఏఈవో కొండలరావుకు అందించారు. దాతను ఆయన అభినందించి ప్రత్యేక దర్శనం కల్పించి స్వామివారి ప్రసాదం అందజేశారు.



ఏఈవో కొండలరావుకు విరాళం అందజేస్తున్న దాత గనిరాజు



రేషన్ బియ్యం అక్రమాలను మంత్రికి వివరిస్తున్న టీడీపీ నాయకుడు శ్రీకాంత్

రేషన్ బియ్యం దందాపై చర్యలు తీసుకోండి

పౌరసరఫరాల శాఖ మంత్రి మనోహర్‌కు ఫిర్యాదు

ఎటపాక, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): చింతూరు డివిజన్ కేంద్రంగా సాగుతున్న రేషన్ బియ్యం దందాపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు టీడీపీ నాయకులు నలజాల శ్రీకాంత్ చౌదరి, గడేసుల రంజిత్ ఫిర్యాదు చేశారు. గురువారం వారు అమరావతిలోని సచివాలయంలో మంత్రిని కలిశారు. నాలుగు విలీన మండలాలతో పాటు తెలంగాణలోని భద్రాచలం నుంచి రేషన్ బియ్యాన్ని అక్రమంగా చింతూరు తరలిస్తున్నారని... అక్కడి నుంచి రాజమహేంద్రవరం, కాకినాడలతో పాటు ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం పేదలకు అందించే రేషన్ బియ్యాన్ని వ్యాపారస్తులు తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటిని కొన్ని రకాల రసాయనాలతో పాలిష్ చేస్తూ బ్లాక్ మార్కెట్‌లో కిలో రూ.60 నుంచి రూ.70 వరకు వరకు విక్రయిస్తూ సొమ్ములు చేసుకుంటున్నారన్నారు. దీనికి స్పందించిన మంత్రి మనోహర్ విచారణకు ఆదేశించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు శ్రీకాంత్ చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో బీజేపీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ నలజాల శ్యామ్ వున్నారు.

'అపార్' అప్డేషన్‌పై డీఎల్డీవో సమీక్ష

సామర్లకోట, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): సామర్లకోట మండలంలో అపార్-ఆధార్ అప్డేషన్‌పై అమలు తీరుపై డీఎల్డీవో పి.వాసుదేవరావు మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో కలిసి గురువారం సాయంత్రం సమీక్షించారు. ఎంపీడీవో హిమమహేశ్వరి, ఎంఈవోలు పుల్లయ్య, శివరామకృష్ణయ్య పాల్గొన్నారు. ఎన్సీసీఐ ఇంటింటా జియో ట్యాగింగ్ వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మం డలంలో వివిధ పథకాల అమలు తీరుపై డీఎల్డీవో వాసు దేవరావుకు ఎంపీడీవో హిమమహేశ్వరి వివరించారు.

రాజమహేంద్రవరం
• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి
ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

నిందితులను కఠినంగా శిక్షించాలి



నిరసన తెలుపుతున్న అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు

రాజమహేంద్రవరం కల్చరల్ నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): తమిళనాడు హోసూర్‌లో బుధవారం న్యాయవాదిని హత్యచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని రాజమహేంద్రవరంలో అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్నాల కోటేశ్వరరావు పేర్కొన్నారు.తమిళనాడు ఘటనను నిరసిస్తూ రాజమహేంద్రవరం జిల్లా కోర్టు సమీపంలో నిరసన ప్రదర్శన చేశారు. తమిళనాడు ప్రభుత్వం ఈ ఘటనను తీవ్రంగా పరిగణించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీర అరుణ్‌కుమార్,కాశి శ్రీనివాసరావు,కె. శ్రీనివాస్, కేఎన్‌వీ.బాబు,పీఎల్.నాగేశ్వరరావు,జి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థినిపై గ్యాంగ్‌రేప్ అమానుషం

సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట రాజమహేంద్రి విద్యాసంస్థల విద్యార్థినుల నిరసన



ఆర్డీవో కృష్ణనాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : విశాఖపట్నంలో లా చదువుతున్న విద్యార్థినిపై గ్యాంగ్ రేప్‌కు పాల్పడడం అమానుషమని రాజమహేంద్రి మహిళా విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ టీకే విశ్వేశ్వరరెడ్డి అన్నారు.ఈ మేరకు గురువారం రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట రాజమహేంద్రి విద్యాసంస్థల విద్యార్థినులు నిరసన ప్రదర్శన చేశారు. ఆర్డీవో కృష్ణనాయక్‌కు నిరసనతో కూడిన వినతిపత్రం అందజేశారు.దీనిపై స్పందించిన ఆర్డీవో కృష్ణనాయక్ మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తేతలి సత్యసౌందర్య ఎన్ఎస్ఎస్ పీవోలు వీరవెంకట్రావు, ఎంకేఎస్.ప్రసాద్, కె.సుధారాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

అసెంబ్లీని సందర్శించిన ఎస్‌కేవీటీ విద్యార్థులు



అసెంబ్లీ వద్ద ఎమ్మెల్యే వాసును కలిసిన ఎస్‌కేవీటీ విద్యార్థులు

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 21(ఆంధ్ర జ్యోతి): రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ డిగ్రీ కళా శాల విద్యార్థులు ఫీల్డ్ టూర్‌లో భాగంగా గురువారం రాష్ట్ర అసెంబ్లీని సందర్శించారు.ఈ మేరకు విద్యార్థులు అసెంబ్లీ వద్ద రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. అసెంబ్లీపై విద్యార్థులకు ఎమ్మెల్యే అవగాహన కల్పించారు.

సమావేశాలు వీక్షించిన 'ఆర్ట్స్' విద్యార్థులు

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన విద్యా, వినోదదాయకంగా సాగిందని కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర ఆర్‌కే తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అమరావతి క్షేత్రపర్యటన ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. రాజనీతిశాస్త్రం, జర్నలిజం, సోషల్‌వర్క్, తత్వశాస్త్ర విద్యార్థులు ఆయా విభాగాల అధ్యాపకులతో ఈ పర్యటన సాగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ విధాన సభ ఆహ్వానంతో రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్ సహకారంతో తమ కళాశాల విద్యార్థులు అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కలిగిందన్నారు. సచివాలయ భవన సముదాయం, ఉండవల్లి గుహల వీక్షణం, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సామాజిక న్యాయశిల్పం ప్రాంగణాన్ని సందర్శించారన్నారు. క్షేత్ర పర్యటనలో రాజనీతిశాస్త్ర అధ్యాపకులు కె.సీతామహాలక్ష్మి నేతృత్వంలో ఆయా విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో గురువారం ట్రాఫిక్ రూల్స్‌పై ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు.తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ బి.మల్లికార్జున, పీవోలు, విద్యార్థులు పాల్గొన్నారు.

7 నుంచి సంతాన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

షష్ఠి మహోత్సవాలు

రాజానగరం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): రాజానగరంలోని శ్రీవల్లీ దేవసేన సంతాన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి 98వ షష్ఠి మహోత్సవాలను డిసెంబరు 7నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఆర్యవైశ్య సంఘ గౌరవాధ్యక్షుడు కంకటాల సత్తిపండు మాట్లాడుతూ 5 రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలకు జిల్లాతో పాటు పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో వస్తారన్నారు. రాత్రుళ్లు సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. సమావేశంలో ఆర్యవైశ్య సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు గ్రంధి నానబ్బులు, మండవిల్లి వెంకన్నబాబు, సముద్రాల రాంబాబు, దవులూరి శ్రీను, కంకటాల రామకృష్ణ, పాలూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వోద్యోగుల మహాసభను

జయప్రదం చేయాలి



గోపాలపురం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల జిల్లా సంఘం ఆధ్వర్యంలో డిసెంబరు 8న జరిగే మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సాంబ్రాలిన్ అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ విద్యాపతికి కార్యాలయంలో మహాసభల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా సాంబ్రాలిన్ మాట్లాడుతూ 8న రాజమహేంద్రవరంలోని జేకే గార్డెన్స్‌లో ఉదయం 10గంటలకు ఈ సమావేశం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం యూనిట్ ఉపాధ్యక్షుడు ఎం.కమల్‌సుందర్, కొవ్వూరు యూనిట్ ఉపాధ్యక్షుడు శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలు లబ్ధిదారులకు

అందించాలి : ముప్పిడి

కొవ్వూరు, నవంబరు 21 (ఆంధ్ర జ్యోతి): టిడ్కో గృ హాలను 100 శాతం పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయాలని ఎమ్మెల్యే ము ప్పిడి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీలో గురువారం ఆయన మాట్లాడుతూ 2014-19లో చంద్రబాబు టిడ్కో గృహాల నిర్మాణం చేపట్టారని, కొవ్వూరులో 480గృహాలు నిర్మిం చగా పనులు 80శాతం పూర్తయ్యాయన్నారు. అనంతరం వచ్చిన వైఎస్ జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం ఉంటున్న ఇళ్లకు అద్దెలు, ముందుగా చెల్లించిన వాటా సొమ్ముకు వడ్డీలు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. ఈ సందర్భంలో బ్యాంకర్లు రుణానికి సంబంధించి ఈఎంఐలు చెల్లించాలని నోటీసులు అందించడంతో ఇబ్బందులు పడుతున్నార న్నారు. త్వరగా గృహాలను లబ్ధిదారులకు అంద జేయాలని కోరారు.

ఘనంగా గాయత్రి హోమం, కార్తీక అన్నసమారాధన



సాయిబాబాను దర్శించుకున్న రుడా చైర్మన్ బీవీఆర్ చౌదరి

రాజానగరం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : కార్తీకమాసాన్ని పురస్కరించుకుని రాజానగరంలోని శ్రీషిర్డీసాయి బాబా మందిరం వద్ద గురువారం గాయత్రీ హోమం, కార్తీక అన్న సమారాధన జరిపారు. ఈ సందర్భంగా బాబాకు నిత్య హారతులతో పాటు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అమలాపురానికి చెందిన రామానంద స్వామీజీ శిష్య బృందం ఆధ్వర్యంలో గాయత్రీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో జరిపారు. కార్యక్రమంలో రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, తహశీల్దార్ ఎస్.లక్ష్మీలావణ్య, సీఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్, వివిధ శాఖల అధికారులు, రాజకీయ నేతలు సాయిబాబాను దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

సవరణ

ఆంధ్రజ్యోతిలో నవంబరు 21 గురువారం నాటి సంచికలో 'బిక్కవోలు ప్రాచీన ఆలయాలను దర్శించిన గన్ని కృష్ణ' శీర్షికన వార్త ప్రచురితమైంది. ఇందులో సమాచార లోపంతో గోలింగేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించిన గన్ని కృష్ణ దంపతులుగా పొరపాటున ప్రచురితమైంది. గన్ని కృష్ణ తన కుమార్తెతో కలసి ఆ ఆలయాన్ని సందర్శించారు. జరిగిన పొరపాటుకు చింతిస్తున్నాం..

\- సంపాదకుడు

కౌలు రైతులకు రుణాలివ్వాలి



వ్యవసాయ శాఖ రూపొందించిన ప్రచురణలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

- జిల్లా కలెక్టర్ ప్రశాంతి
- రెండో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష
- శాఖల వారీగా లక్ష్యాలు సాధించాలని అధికారులకు ఆదేశం

రాజమహేంద్రవరం సిటీ,నవంబరు 21(ఆంధ్రజ్యోతి):కౌలు రైతులకు రుణాలు మంజూరు చేసి, రైతు ఆర్థిక స్థితిని మెరుగుపరచే విధంగా రుణాల లక్ష్యల ప్రగతిని సాధించాలని జిల్లా కలెక్టర్ పి.ప్ర శాంతి అన్నారు. గురువారం కలెక్టర్ చాంబర్‌లో వ్యవసాయం, హార్టికల్చర్, మత్స్యశాఖ, మైక్రో ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్‌బీ, డీఆర్‌డీఏ శాఖల ద్వారా చేపటి అమలు చేస్తున్న ప్రగతి లక్ష్యాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ మొదటిగా జిల్లాలో వ్యవసాయ అను బంధ రంగాలు, ప్రభుత్వ ప్రాధాన్యత పనులు, సంక్షేమ శాఖల పనితీరుపై శాఖల వారీగా రెండో వంద రోజుల కార్యాచరణ అమలుకై నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులను ఆదే శించారు. అలాగే వ్యవసాయ రంగంలో చేపట్టిన కార్యక్రమాల లక్ష్యసాధనను పూర్తిచేయాలన్నారు. భూసార పరీక్షలు, వరితో పాటు ఇతర అంతర పంటలను ప్రోత్సహించాలన్నారు. కౌలు రైతులకు రుణాలు మంజూరు చేసి, రైతు ఆర్థిక స్థితిని మెరుగుపరచే విధంగా రుణాల లక్ష్యల ప్రగతిని సాధించాలన్నారు. జిల్లాలో మామిడి, అరటి, కోకో పండ్లు తోటల ప్రగతిపై సమీక్షించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన అంతర్గత రహదారులు లింక్ రోడ్ల నిర్మాణం, నిడదవోలు పట్టిం పాలెం రహదారి అభివృద్ధికి అంచనాలు రూపొందించాలన్నారు. రోడ్లు భవనాల శాఖ ద్వారా చేపట్టిన వివిధ పనుల పురోగతిపై సమీక్షించారు. జిల్లాలో రహదారుల అభివృద్ధికి రూ.10 కోట్లతో 120 పనులు మంజూరు కాగా 46 పనులకు టెండర్లు ప్రక్రియ పూర్తికాగా 19 గ్రౌండ్ లెవెల్లో ఉన్నాయని, 6పనులు పూర్తయ్యాయన్నారు. డ్రైన్ కల్వర్టుకు సంబంధించి రూ.15 కోట్లతో 74పనులు మంజురు కాగా టెండర్లు ప్రక్రియలో ఉన్నట్టు తెలిపారు. అలాగే మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ ద్వారా చేపట్టిన పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన తొలి 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక, ప్రగతి చేపట్టిన పనులను రెండో 100 రోజుల లక్ష్యాలను సాధించడంలో సమన్వయంతో పనిచేయాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్.మాధవరావు, జిల్లా మత్స్య శాఖాధికారి వి.కృష్ణారావు, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి ఎ.దుర్గేష్, బి.సుజాతకుమారి, డీఆర్‌డీఏ పీడీ ఎన్వీవీఎస్ మూర్తి, జిల్లా ఆర్అండ్‌బీ అధికారి ఎస్‌బీవీ రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయానికి మరింత ప్రాధాన్యం

రాజమహేంద్రవరం రూరల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయానికి మరింత ప్రాధాన్యమివ్వాలని కలెక్టర్ ప్రశాంతి అన్నారు. కలెక్టరేట్‌లో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలపై రూపొందించిన పుస్తకం, ఇతర సాధనాలను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. వ్యవసాయ శాఖ రూపొందించిన పుస్తకంలో ఆరోగ్యం, పోషణ, మహిళా సంఘాల పాత్ర, వంటి తొమ్మిది సార్వత్రిక సూత్రాలపై రైతులకు పూర్తి స్థాయిలో అర్థమయ్యేలా రూపకల్పన చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్.మాధవరావు, ప్రకృతి వ్యవసాయ శాఖ డీపీఎం బి.తాతారావు, ప్రాథమిక రంగ శాఖల అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి : టీకే



కోరుకొండలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశ దృశ్యం

కోరుకొండ, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి అన్నారు. గురువారం కోరుకొండ హరేరామ ఆలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ షర్మిల ఏపీ పీసీసీ పగ్గాలు చేపట్టిన నాటి నుంచి ప్రతి సమస్యపైన ఎదురీది ప్రజల పక్షాన పోరాడుతున్నారన్నారు. ఇటీవల వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో 4320 మంది ఉద్యోగులను తొలగిస్తారంటే వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారికి న్యాయం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వైసీపీ వృక్షం కొమ్మలను ఒక్కొక్కటిగా విచ్ఛిన్నం చేస్తున్నాయని, జగన్ ప్రజల విశ్వాసం కోల్పోయారని త్వరలో ఆయన జైలుకు పోవడం ఖాయమన్నారు. చంద్రబాబు మాటలు ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరని దానికి నిదర్శనం ఎన్నికల ముందు వలంటీర్లకు రూ.10 వేలు ఇస్తామని చెప్పి 2.50లక్షల మంది వలంటీర్ల బతుకులను దుర్భరం చేశారన్నారు. రానున్న రోజులు కాంగ్రెస్ పార్టీవేనని, పార్టీలోకి ఎవరు వస్తానన్న వారిని అక్కున చేర్చుకుంటామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, డాక్టర్ వైఏ వడయార్, మోర్త శారద, డాక్టర్ వడయార్ శ్రీనివాస్, గరగ శ్రీధర్, దోసపాటి సత్యప్రసాద్, ముప్పిడిశెట్టి శ్రీను, నల్లా వీర్రాజు పాల్గొన్నారు.

నటుడు కాశీవిశ్వనాథ్‌కు

మాతృ వియోగం



సీతానగరం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ నటుడు, దర్శకుడు యనమదల కాశీ విశ్వనాథ్ తల్లి మంగమణి(78) గురువారం రాత్రి మృతిచెందారు. పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన మంగమణికి కాశీ విశ్వనాథ్‌తో పాటు కుమార్తె పరిమి సూర్యకుమారి ఉన్నారు.

5 నుంచి నీటి సంఘాల ఎన్నికలు

ధవళేశ్వరం, నవంబరు 21(ఆంధ్రజ్యోతి):నీటి సంఘాల ఎన్నికలు డిసెంబరు 5 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ మేరకు వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఎన్నికలకు డిసెంబరు 5వ తేదీన నోటిఫికేషన్, 8న ఎన్నికలు నిర్వహించనున్నారు. అనంతరం 8న డిస్ట్రిబ్యూటరీ కమిటీల ఎన్నికకు నోటిఫికేషన్, 11న ఎన్నికల నిర్వహించనున్నారు. 14న ప్రాజెక్టు కమిటీకి ఎన్నికలు జరగనున్నాయి

అయ్యప్ప దీక్షధారుల ఇరుముళ్లు

దేవరపల్లి, నవంబరు 21(ఆం ధ్రజ్యోతి): దేవరపల్లిలో అయ్యప్ప దీక్షధారులు అయ్యప్ప స్వామి, ఉమారామలింగేశ్వరస్వామి ఆలయాల వద్ద గురువారం ఇరుముళ్ల కట్టు ప్రారంభించారు. గురుస్వాములు పొన్నాడ వెంకటరమణ, నాగాచార్యులు, జుట్టా నాగేశ్వరరావు ఇరుముళ్లు కట్టారు. స్వాములు గ్రామంలోని అన్ని గుళ్లకు వెళ్లి ప్రదక్షిణలు చేసిశబరిమలై బయలుదేరారు.

24న వెలమ కార్తీక

వన సమారాధన

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): వెలమ సంఘీయు కార్తీక వన సమారాధన ఆదివారం నిర్వహిస్తున్నామని నగర వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కిలపర్తి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక గంటా గన్నిరాజు కల్యాణ మండపంలో గురువారం నిర్వహించిన వెలమ సంక్షేమ వనసమారాధన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. నామవరం రోడ్డులోని శాటిలైట్ సిటీ సమీపంలో ఉన్న గొర్రెల వీరసూర్య అప్పారావు తోటలో జరుగుతుందని పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఉచిత వెలమ వివాహ వేదిక నిర్వహిస్తున్నామన్నారు. వివిధ ప్రాంతాల నుంచి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు.

ముగిసిన జాతీయ

గ్రంథాలయ వారోత్సవాలు

రాజమహేంద్రవరం సిటి, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): స్థానిక వీరేశలింగం పురమందిరంలో నిర్వహిస్తున్న గ్రంథాల వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. దీనిలో భాగంగా వీరేశలింగం పంతులు జీవితంలో ముఖ్య సంఘటనలపై రంగస్థల కళాకారుడు నరవ గోపాల కృష్ణ బృందం ప్రదర్శన ఆకట్టుకుంది. వివిధ క్రీడల్లో విజేతలకు టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యర్రా వేణుగోపాలరాయుడు ,మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల వీర్రాజు, మంచాల బాబ్జి, కురగంటి సతీష్, అరవ సురేష్, లంక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో

'నన్నయ' విద్యార్థికి గాయాలు

రాజానగరం, నవంబరు 21: జాతీయ రహదారిపై ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎదురుగా హైవేపై లారీ ఢీకొని వర్శిటీ విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. ఏలేశ్వరానికి చెందిన గారా సన్ని హాస్టల్లో ఉంటూ నన్నయ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. గురువారం వర్శిటీ నుంచి బయటకు వచ్చి నన్నయ వర్శిటీ ఎదురుగా ఉన్న హైవే మార్జిన్‌లో నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో పచ్చగడ్డి మోపులతో వెళ్తున్న మోటార్‌సైకిల్ మీద ఉన్న పచ్చగడ్డి మోపు విద్యార్థి సన్నికి తగలడంతో కిందపడిపోయాడు. ఆ సమయంలో కాకినాడ నుంచి నల్గొండ వైపుగా వెళ్తున్న లారీ సన్ని కాలు పైనుంచి వెళ్లడంతో విద్యార్థి కాలికి బలమైన గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న యూనివర్శిటీ అధ్యాపకులు, తోటి విద్యార్థులు, రాజానగరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయాలపాలైన విద్యార్థికి సపర్యలు చేశారు. అనంతరం 108 వాహనంలో చికిత్స కోసం రాజమహేంద్రవరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.



ప్రత్యేక అలంకరణలో షిర్డీసాయి

బాబాకు పాలాభిషేకం

కోరుకొండ, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): బూరుగుపూడి ద్వారకా షిర్డీసాయిబాబాకు గురువారం 108 లీటర్ల పాలతో అభిషేకం జరిపారు. సాయిబాబాకు ప్రత్యేక పంచామృత అభిషేకాలు, అర్చనలు, హారతులు జరిపారు. కోరుకొండ పరిసర ప్రాంతాల భక్తులు సాయి బాబాను దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కంటే నాగ కేశవరావు, గురుదేవులు మామిడిపల్లి రామారావు, గండుబోయిన వెంకట సుబ్బారావు, మాలతి దంపతులు, మిద్దే వీరవెంకటరావు, నాగమణి దంపతులు బాబాకు పాలాభిషేకం చేశారు.



బత్తుల నాగేశ్వరరావుకు అభినందన

యాదవ సంఘాభివృద్ధికి కృషి

బత్తుల నాగేశ్వరరావు

దివాన్‌చెరువు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : యాదవ సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని యాదవ కార్పొరేషన్ సభ్యుడు బత్తుల నాగేశ్వరరావు అన్నారు. రాజమహేంద్రవరం, నిడదవోలు మండలాలకు చెందిన యాదవ సంక్షేమ సంఘం సభ్యులు గురువారం నాగేశ్వరరావును సత్కరించారు. ఆయన మాట్లాడుతూ తనకు యాదవ కార్పొరేషన్‌లో స్థానం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, యువ నాయకుడు లోకేష్‌కు అభినందనలు తెలిపారు. ఇందుకు కృషి చేసిన రాజమహేంద్రవరం రుడా చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్న బొడ్డు వెంకటరమణ చౌదరి, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు, సీఎం టూర్ కమిటీ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కార్పొరేషన్ల చైర్మన్లకు ఎమ్మెల్యే అభినందన



బాధ్యతలు స్వీకరించిన సురేంద్రకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

అనపర్తి, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): ఇటీవల పలు కార్పొరేషన్ల చైర్మన్లుగా ఎంపికై పదవీ బాధ్యతలు స్వీకరించిన వారిని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గురువారం కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ గొల్లపూడి బీసీ భవన్‌లో ఏపీ గవర ఫెడరేషన్, వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మళ్ల సురేంద్ర, కొప్పుల వెలమ వెల్ఫేర్, ఫెడరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పీవీజీ కుమార్, ఏపీ స్టేట్ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్‌గా నియమితులైన పీలా గోవింద్‌లను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. తాడేపల్లిలో ఏపీ అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్‌గా మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సిరి గ్రీన్ జ్యూవెల్ అపార్ట్‌మెంట్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన సన్మానంలో పాల్గొని మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి దంపతులను ఎమ్మెల్యే నల్లమిల్లి సత్కరించారు.

బెల్ట్‌షాపు నిర్వాహకుడి అరెస్టు

124 మద్యం సీసాలు స్వాధీనం

అనపర్తి/రంగంపేట, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): అనపర్తి మండలం పులగుర్త, రంగంపేట మండలం సింగంపల్లి గ్రామాల్లో బుధవారం రాత్రి రంగంపేట ఎక్సైజ్ పోలీసులు, మంగళగిరి ఎఫ్‌టీఎఫ్ సిబ్బందితో కలిసి దాడులు జరిపారు. ఈ దాడు ల్లో అనధికారికంగా బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి వారి నుంచి 124 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్టు సీఐ సుధ తెలిపారు. వీరిని కోర్టు లో హాజరుపరచినట్టు సీఐ తెలిపారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

• ఏడుగురు అరెస్టు • 7 మోటారు సైకిళ్లు, కారు స్వాధీనం

అనపర్తి, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): అనపర్తి మండలం కుతుకులూరు శివారు చింతలరోడ్డులో బుధవారం అర్ధరాత్రి పోలీసులు పేకాట శిబిరంపై దాడులు జరిపి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్ వివరాల ప్రకారం..కుతుకులూరులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సీఐ వీఎల్‌వీకే సుమంత్ పర్యవేక్షణలో దాడులు జరిపామన్నారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి ఏడు మోటారు సైకిళ్ళు, కారు, రూ.22,030 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అప్రమత్తతతో సైబర్ నేరాలు కట్టడి

గోకవరం, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): అప్రమత్తంగా ఉంటే సైబర్ నేరాలను చాలా వరకు అరికట్టవచ్చని కోరుకొండ సీఐ సత్యకిషోర్ అన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గురువారం గోకవరంలో ర్యాలీ జరిపారు. పోలీస్ స్టేషన్ నుంచి దేవీచౌక్ వరకు ప్రధాన రహదారిపై విద్యార్థులు, బ్యాంక్ ఉద్యోగులతో ర్యాలీ చేపట్టారు. సీఐ మాట్లాడుతూ ఇటీవల సైబర్ నేరాల బారినపడిన వారి సంఖ్య అధికమైందన్నారు. స్మార్ట్‌ఫోన్‌ల వాడకంపై అవగాహన లేకపోవడం, వచ్చే ప్రతి లింక్‌ను క్లిక్ చేయడం, ఓటీపీ విషయాల్లో గోప్యత పాటించకపోవడంతో సైబర్ నేరాల బారిన పడుతున్నవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోందన్నారు. సైబర్ నేరగాళ్ల బారినపడితే వెంటనే 1930 నెంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో స్థానిక పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వరి విత్తనాలు పంపిణీ

కోరుకొండ, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): మార్టేరు పరిశోధన సంస్థ నుంచి అభివృద్ధి చేసిన నూతన వరి వంగడం చిరు సంచులను (ఎంటీయూ 1426) ఈ రబీ సీజన్‌లో మొదటి సారిగా రైతుల కమతాల్లో ప్రయోగాల నిమిత్తం ఏరువాక శాస్త్రవేత్తలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వరి విత్తనం 125 రోజుల్లో పక్వానికి వచ్చి హెక్టారుకు 6.5 టన్నుల నుంచి 7 టన్నుల దిగుబడి వస్తుందన్నారు. అగ్ని తెగులు, ఎండు ఆకుతెగులు, దోమపోటు, ఉల్లికోడు తెగులు తట్టుకుంటుందన్నారు. కోటికేశవరం, శ్రీరంగపట్నంలోని అభ్యుదయ రైతులకు ఈ వరి రకం విత్తనాల చిరు సంచులు అందించి ఆ విత్తనం గుణగణాలు వివరించామన్నారు. కార్యక్రమంలో అభ్యుదయ రైతులు ఉండ్రు వీరభద్రరావు, నందిపాటి హరిబాబు, వెంకట్రావు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, ఏరువాక శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

కోడూరి పుస్తకాల ఆవిష్కరణ

రాజమహేంద్రవరం కల్చరల్ నవంబర్ 21(ఆంధ్రజ్యోతి): ప్రముఖ గాంధేయవాది, రచయిత కోడూరి శ్రీరామమూర్తి రచించిన 3 విశిష్టమైన రచనల ఆవిష్కరణ గురువారం దానవాయిపేట ఆయన స్వగృహంలో జరిగింది. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు చెలికాని స్టాలిన్ మాట్లాడుతూ నోబెల్ గ్రహీత బెట్రాండ్ రస్సెల్ జీవితం, మహాత్మాగాంధీని ప్రభావితం చేసిన జాన్ రస్కిన్ అన్ టు ది లాస్ట్, భారతి స్మృతి మొదలైన రచనలు కోడూరి ఈ వృద్ధ వయసులో చేయడం ఆశ్చర్యకరమని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ప్రజాపత్రిక సుదర్శన్, అడుగుజాడ రవికాంత్, అరిపిరాల నారాయణరావు, కళాగౌతమి బివిఎస్ మూర్తి, జార్జి ప్రసాద్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వాహనాలకు నో వే!



రోడ్ కం రైలు బ్రిడ్జి పైకి భారీ వాహనాలు రాకుండా ఏర్పాటు చేసిన భారీ గడ్డర్లు

కొవ్వూరు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : కొవ్వూరు-రాజమహేంద్రవరంలను కలుపుతూ నిర్మించిన రోడ్ కం రైలు బ్రిడ్జిపై భద్రత దృష్ట్యా భారీ గడ్డర్లు ఏర్పాటు చేశారు. రోడ్డు కం రైలు బ్రిడ్జి బలహీనపడడంతో గతంలోనే భారీ వాహనాలను నిషేధించారు. వంతెనపై చిన్న వాహనాలతో పాటు ఆర్టీసి పల్లెవెలుగు బస్సులకు మాత్రమే అనుమతులు మంజూరు చేశారు. గతంలో ఆర్అండ్‌బీ అధికారులు ఏర్పాటు చేసిన గడ్డర్లను రాత్రి సమయాల్లో భారీ వాహనాలు ఢీకొట్టడంతో కింద పడిపోయేవి. పోలీసు అధికారుల సూచనల మేరకు బ్రిడ్జికి ఇరువైపులా రైల్వేశాఖ ఆధ్వర్యంలో శాశ్వతంగా భారీ గడ్డర్లను ఏర్పాటుచేశారు. విజయవాడ,విశాఖపట్నం నుంచి వచ్చే ప్రైవేటు, ఆర్టీసీ హైటెక్, ఎక్స్‌ప్రెస్ బస్సులు సైతం గామన్‌బ్రిడ్జి మీదుగా తిరిగి రావాల్సిందే.

అనపర్తిలో అధికారుల తనిఖీలు



అనపర్తిలో కళావేదిక వద్ద కొలతలు తీసుకుంటున్న సిబ్బంది

అనపర్తి, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : రుడా నిధులు పక్కదారి పట్టడంపై అధికారులు ఆరా తీశారు. ఆంధ్రజ్యోతిలో "రుడా నిధులు హాంఫట్" శీర్షికన గురువారం ప్రచురితమైన కథ నంపై రుడా అధికారులు స్పందించారు.ఈ మేరకు గురువారం ఉదయం అనపర్తికి చేరుకుని పంచాయతీ రామాలయ ఆవరణలో ఉన్న కళావేదిక వద్ద రుడా నిధులతో నిర్మించిన వేదిక గోడలను పరిశీలించారు.నిర్మాణం చేపట్టిన గోడల కొలతలు తీసుకున్నారు.ఈ మేరకు అధికారులను ప్రశ్నించగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్మాణ కొలతలు సేకరించామని తెలిపా రు. ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారు.రుడా నిధులతో చేపట్టిన ప్రతి అభివృద్ధి పనిపైనా లోతుగా దృష్టి సారించి.. అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు చేపట్టి నిధులు రికవరీచేయాలని ప్రజలు కోరుతున్నారు.

మూడో నెల కూడా తీసుకోకపోతే రద్దు

ఈ నెల ఒకటి నుంచే అమల్లోకి..

రాజమహేంద్రవరం, నవంబరు 21(ఆంధ్రజ్యోతి) : పింఛన్‌దార్లకు శుభవార్త. పింఛన్ ఇచ్చే సమయంలో అందుబాటులో లేకపోయినా,ఏదైనా ఊరెళ్లినా, మూడు నెలలకోసారి తీసుకోవచ్చు. కానీ మూడో నెల కూడా పింఛన్ తీసుకోవడానికి అందుబాటులో లేకపోతే అది రద్దవుతుంది. మళ్లీ నాల్గో నెలలో అందుబాటులోకి వస్తే కొత్త పింఛన్ మాత్రం ఇస్తారు. బకాయిలు ఇవ్వరు.ఈ మేరకు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖకు చెందిన సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) జి.వీరపాండ్యన్ ఉత్తర్వులు జారీ చేసినట్టు డీఆర్‌డీఏ పీడీ మూర్తి తెలిపారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశాల మేరకు ఇది ఈ నెల 1 నుంచే అమల్లోకి వచ్చినట్టు పరిగణిస్తారన్నారు. ఒక నెల పింఛన్ తీసుకోకపోతే పింఛన్‌దారుడు తాత్కాలికంగా వలసవెళ్లినట్టు భావించి, రెండో నెల పింఛన్‌తో పాటు ఒకటో నెల బకాయి ఇస్తామన్నారు. వరసగా రెండు నెలలు తీసుకోకపోతే మూడో నెలలో రెండు నెలల బకాయితో పాటు మొత్తం 3 పింఛన్ల సొమ్ము తీసుకోవచ్చని చెప్పారు. కానీ వరుసగా మూడు నెలల పాటు పింఛన్ తీసుకోకపోతే మొత్తం రద్దవుతుందని చెప్పారు.ఒక వేళ పింఛన్‌దారు తర్వాత నెలలో వస్తే సచివాలయ వేల్ఫేర్ అసిస్టెంట్, ఎడ్యుకేషన్‌సెక్రటరీ, ఎంపీడీవో ద్వారా కొత్తపెన్షన్ పొందవచ్చన్నారు. కానీ పాత నెల పింఛన్‌కు అర్హత ఉండదన్నారు.



రోడ్డుపై ఎస్పీ తనిఖీలు

ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా నడుచుకోండి

ఎస్పీ నరసింహ కిశోర్

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల చాలా మర్యాదగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ డి. నరసింహకిశోర్ సూచించారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరు పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణం, రికార్డు రూమ్‌ను పరిశీలించి మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల స్కూల్స్, హోటల్స్ తదితర ప్రదేశాల్లో నిఘా ఏర్పాటు చేయాలన్నారు.ఎక్కువగా విజిటబుల్ పోలీసింగ్ చేయాలని, నేర నియంత్రణ నివారణ చర్యలు చేపట్టాలన్నారు. రాత్రి, పగలు బీట్ల పనితీరును నిరంతరం మానిటరింగ్ చేయాలని అప్పుడే నేరాలు తగ్గుతాయని తెలిపారు. రౌడీషీటర్ల కదలికలు, కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి రోజు డ్రంకెన్ డ్రైవ్ ,ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించాలన్నారు. సిబ్బంది సమ స్యలు తెలుసుకుని పరిష్కరిస్తామన్నారు.

ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు వద్దు

వామపక్ష నాయకుల ధర్నా

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని సీపీఐ, సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. రాజమహేంద్రవరం విద్యుత్‌భవన్ ఎదుట గురువారం సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ రూ.17 వేల కోట్లకు పైగా ఉన్న విద్యుత్ ట్రూఅప్ ఛార్జీల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని కోరారు. విద్యుత్ స్మార్టు మీటర్ల ఏర్పాటు ప్రజలకు ఉరితాళ్లుగా మారుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే వీటిని నిలిపివేయాలని కోరారు. విద్యుత్ వినియోగదారుల అనుమతి కూడా లేకుండా చిన్న, మధ్యతరగతి వ్యాపార సంస్థలతో సహా అందరికీ స్మార్ట్ మీటర్లు పెట్టడం అన్యాయమన్నారు. దీన్ని విద్యుత్ వినియోగదారులు ప్రతిఘటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం నగర కార్యదర్శులు కొండలరావు, పవన్, ఐద్వా నాయకురాలు తులసి,కె.రామకృష్ణ, రాజా, రామకృష్ణ, సావిత్రి, రాంబాబు, యడ్ల లక్ష్మి, అప్పలనాయుడు పాల్గొన్నారు.

కుమార్తె వెళ్లిపోయిందని..

తల్లి ఆత్మహత్య

నిడదవోలు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : తన కుమార్తె ఇంటి నుంచి వెళ్లిపోవడంతో మనస్తాపానికి గురై తల్లి ఆత్మహత్యకు పాల్పడింది. నిడదవోలు మండలం కోరుమామిడికి చెందిన యజ్జవరపు ఆదిలక్ష్మి(42) కుమార్తె ఇటీవల ఇంటి నుంచి వెళ్లిపోయింది. అప్పటి నుంచి ఆమె ముభావంగా ఉంటుంది. ఇదిలా ఉండగా ఈ నెల 19వ తేదీ మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగేసింది. కొద్ది సేపటికి కుటుంబీకులు గమనించి నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్య సేవల నిమిత్తం రాజానగరం జీఎస్ఎల్ ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ గురువారం మృతిచెందింది. మృతురాలి భర్త సత్తిబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సమిశ్రగూడెం ఎస్ఐ కె.వీరబాబు తెలిపారు.

దుబాయ్ స్నేహితులు చోరీలు చేస్తున్నారు! 7

లాభాల్లేవ్.. నష్టాలే!



మద్యం వ్యాపారుల గగ్గోలు



- జిల్లాలో 125 షాపులు
- అమ్మకాలు బాగు..బాగు
- అయినా తగ్గని నష్టాలు
- నెలకూ రూ.5 లక్షల నష్టం
- ప్రస్తుతం 10 శాతమే కమీషన్
- గెజిట్ మేరకు కమీషన్ ఇవ్వాలి
- 20 శాతానికి డిమాండ్
- మరోవైపు బెల్ట్ షాపుల జోరు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

మద్యం వ్యాపారంలో నష్టాలు వస్తున్నాయని లైసెన్స్‌దారులు గగ్గోలు పెడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 125 మద్యం షాపులకు నోటిఫికేషన్ విడుదల చేయగా 4384 దరఖాస్తులు వచ్చాయి. సుమారు రూ.87 కోట్ల ఆదాయం వచ్చింది. జిల్లా వ్యాప్తంగా ఒక్కో షాపునకు సుమారుగా 35 దరఖాస్తులు అందాయి. అంటే ఈ లెక్కన ఒక్కో షాపునకు దరఖాస్తు ఫీజు రూపేణా వచ్చిన ఆదాయమే అక్షరాలా రూ.70 లక్షలు. చాలా మంది సిండికేట్‌గా ఏర్పడి 200 నుంచి 300 పైనే దరఖాస్తులు చేశారు. ఒక్కో సిండికేట్‌కు 10 నుంచి ఐదు షాపులు మాత్రమే దక్కాయి. దీంతో ప్రస్తుతం మద్యం వ్యాపారంలో భాగస్వాములు పెరిగిపోయారు. దరఖాస్తు ఫీజు రూపేణా చేసిన ఖర్చు కోట్లు దాటింది.ప్రస్తుతం మద్యం అమ్మకాలు బాగానే ఉన్నా లైసెన్స్‌లకు ఫీజు రూపేణా ఖర్చు చేసిన దానితో పోల్చి చూసుకుంటే నష్టాలు వస్తున్నాయి. దీంతో వ్యాపారులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం నోటిఫికేషన్ ముందు 20 శాతం కమీషన్ ఇస్తానని ప్రకటించింది. దీంతో మద్యం వ్యాపారులు పెద్ద ఎత్తున క్యూకట్టారు. ప్రస్తుతం 10 నుంచి 11 శాతమే కమీషన్ రావడంతో నష్టాలు వస్తున్నాయని.. 20శాతం చేయాలని కోరుతున్నారు. కమీషన్ పూర్తిగా ఇవ్వకపోవడం వల్ల ఒక్కో దుకాణదారు నెలకు రూ.5 లక్షల వంతున నష్టపోతున్నట్టు వాపోతున్నారు.

జిల్లాలో 205 కోట్ల అమ్మకాలు

మద్యం కొత్తపాలసీ ప్రకారం గత నెల 16 నుంచి జిల్లాలో మొత్తం 125 ప్రైవేటు మద్యం దుకాణాలు ఆరంభించిన సంగతి తెలిసిందే. జిల్లాలో మద్యం డిపోలు రెండు ఉన్నాయి. రాజమహేంద్రవరంలో డిపో పరిధిలో 125 ఉన్నాయి.అందులో రాజమహేంద్రవరం పరిధిలో 74, అంబేద్కర్ కోనసీమ పరిధిలో 40, ఏజెన్సీ ప్రాంతంలో 11 ఉన్నాయి. మొత్తం 27 బార్లు ఉన్నాయి. చాగల్లు డిపో పరిధిలో 111 దుకాణాలు , 10 బార్లు ఉన్నాయి.అందులో కొవ్వూరు డివిజన్‌లో 43, పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో 40, ఏలూరు జిల్లా పరిధిలో 28 దుకాణాలు ఉన్నాయి.మొత్తం రాజమహేంద్రవరం, చాగల్లు డిపోల పరిధిలో 236 దుకాణాలు ఉన్నాయి. 37 బార్లు ఉన్నాయి. వీటి పరిధిలో అక్టోబరు 16 నుంచి ఈ నెల 21వ తేదీ వరకూ రూ.205 కోట్ల మద్యం అమ్ముడైంది. అక్టోబరులో 100 కోట్లు, నవంబరులో ఇప్పటి వరకూ రూ.105 కోట్లు అమ్మకాలు జరిగాయి. జిల్లాలో షాపులు మొద లైన తర్వాత బార్లలో అమ్మకాలు తగ్గినట్టు చెబుతున్నారు.మరో వైపు బెల్ట్ షాపుల జోరు పెరిగినట్టు సమాచారం. దీంతో అధికారులు విస్తృతంగా దాడులు చేస్తున్నారు.ఇప్పటి వరకూ 80 కేసులు నమోదు చేశారు. సారా కేసులు 8 నమోదు చేశారు.బెల్ట్ షాపుల నియంత్రణకు చర్యలు చేపడుతున్నారు.

కోర్టుకు 11 మంది లైసెన్స్‌దార్లు

రాజమహేంద్రవరం రూరల్‌లో 7, అర్బన్4 పరిధిలో నాలుగు షాపుల లైసెన్స్‌దారులు కోర్టు కెళ్లారు.దీంతో వారికి ఇంకా పర్మినెంట్ లైసెన్స్ ఇవ్వలేదు.తాత్కాలిక లైసెన్స్‌లతో నడుస్తున్నాయి. రూరల్ పరిధిలోని దుకాణాలకు అర్బన్ ఏరియాకు వర్తించే రిటైల్ ఎక్సయిజ్ టాక్స్ ప్రకారం దుకాణానికి ఏడాదికి రూ.85లక్షలు వం తున వర్తింపచేసి అధికారులు డబ్బు కట్టించుకున్నారు.కానీ అర్బన్ ఏరియాకు వర్తించే జాతీయ, రాష్ట్ర రహదారుల ప్రక్కన దుకాణాలు పెట్టుకోవడానికి అనుమతివ్వలేదు. దీంతో తాము రిటైల్ ఎక్సయిజ్ టాక్స్ అర్బన్ ఏరియా ప్రకారమే కడుతున్నాం కాబట్టి తమకు కూడా జాతీయ, రాష్ట్ర రహదారుల ప్రక్కన దుకాణాలు పెట్టుకోవడానికి అనుమతివ్వాలని కోరుతూ కోర్టుకు వెళ్లారు. అర్బన్ ఏరియాలో దుకాణదారులు దూరం పరిధి విషయంలో కోర్టు కెళ్లారు.దీంతో మద్యం షాపుల వ్యవహారంలో ఇదో పెద్ద తలనొప్పిగా మారింది.



ఎక్సయిజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రతో చర్చిస్తున్న రాష్ట్ర లైసెన్స్‌దారుల అసోసియేషన్ నాయకులు

20 శాతం కమీషన్ ఇవ్వాలని మంత్రికి విన్నపం

కొవ్వూరు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : గెజిట్‌లో పొందుపర్చిన విధంగా (లిక్కర్) మద్యం షాపుల లైసెన్సుదారులకు 20 శాతం కమీషన్ అందించాలని ఎక్సయిజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్రను మద్యం షాపుల లైసెన్సుదారుల రాష్ట్ర అసోసియేషన్ నాయకులు కోరారు. రాజధాని అమరావతిలో మద్యం షాపుల లైసెన్సుదారుల రాష్ట్ర అసోసియేషన్ నాయకులు రాయల సుబ్బారావు, ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, పశ్చిమ గోదావరి జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు మంత్రి కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. మద్యం షాపుల లైసెన్సుదారులకు 20 శాతం కమీషన్ అందజేస్తామని లిక్కర్ పాలసీ గెజిట్‌లో పొందుపర్చారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 3300 మద్యం షాపులకు 90 వేల దరఖాస్తులు వచ్చాయి. సరాసరిన ఒక్కొక్క షాపుకు రూ.60 లక్షలు ఖర్చు అయ్యిందన్నారు. ప్రస్తుతం లైసెన్సుదారులకు 10 శాతం మాత్రమే కమీషన్ అందజేస్తున్నారు. ఖర్చులు కూడా రావడం లేదని తెలిపారు. దీనికి తోడు 2వ విడత కిస్తీ మొదటి నెలకే కట్టించుకున్నారు. గతంలో కిస్తీ చెల్లించడం ఆలస్యమైతే వడ్డీ కట్టించుకునే వారని, ప్రస్తుతం వడ్డీతో పాటు పెనాల్టీ కట్టించుకుంటున్నారన్నారు.గెజిట్‌లో పొందుపర్చిన విధంగా 20 శాతం కమీషన్ అందించాలని కోరారు. కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కొఠారు వెంకట్రావు, నామాన పరమేష్ పాల్గొన్నారు.



మత్స్యకార మహిళకు సన్మానం





తీపర్రు ఫిషర్‌మెన్ సొసైటీ సభ్యులకు సన్మానం

మత్స్యకారులు ఎదగాలి

- జీవనోపాధి పెంచడమే లక్ష్యం
- మత్స్య సంపదకు మార్కెట్
- 35 లక్షల చేప పిల్లల విడుదల
- ఘనంగా మత్స్యకార దినోత్సవం
- కలెక్టర్ ప్రశాంతి



గోదారిలో చేప పిల్లలు విడుదల చేస్తున్న కలెక్టర్

ధవళేశ్వరం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): మత్స్యకార కుటుంబాల జీవనోపాధిని పెంపొందించేందుకు ప్రభుత్వం అనేక పథకాలు రూపొందించిందని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు.ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో గురువారం ఉదయం కాటన్ బ్యారేజ్ సమీపంలో చేపపిల్లలను గోదావరిలో విడుదల చేసి మాట్లాడారు. మత్స్యకారుల జీవనప్రమాణాలు పెంపొందించే దిశగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆక్వా సంబంధిత పరిశ్రమలు, మత్స్య ఉత్పత్తుల ఎగుమతులపై దృష్టి సారించాలన్నారు. వేటాడిన మత్స్య సంపదకు మెరుగైన మార్కెట్ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ రోజు గోదావరిలో విడుదల చేసిన 35 లక్షల చేపపిల్లలు ఆరు నెలల్లో ఎదిగి గోదావరిలో మత్స్యసంపద సమృద్ధిగా లభ్యమవుతుందన్నారు. మత్స్యకారుల పిల్లలు మత్స్యఆధారిత పరిశ్రమల వైపు దృష్టి సారించాలన్నారు. విదేశాల్లో డ్రైఫిష్‌కు చాలా డిమాండ్ ఉందన్నారు.అందుబాటులో ఉన్న సోలార్ డ్రై టెక్నాలజీతో డ్రై ఫిష్ తయారు చేసి ఎగుమతి చేయాలన్నారు. జిల్లా మత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు మాట్లాడుతూ వాతావరణ మార్పులతో రోజురోజుకు తగ్గుతున్న మత్స్య సంపదను కాపాడుకోవాలన్నారు. అనంతరం పలువురు మత్స్యకారులను కలెక్టర్ ప్రశాంతి సన్మానించారు. రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజీలో ఎంఎస్సీ ఆక్వాకల్చర్ చదువుతూ చేప పిల్లల ఉత్పత్తి, పెంపకంపై శిక్షణ పొందిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తహశీల్దార్ పీవీకుమార్,అధికారులు పాల్గొన్నారు.

తీపర్రుకు ఉత్తమ ఫిషరీస్ సొసైటీ అవార్డు

పెరవలి, నవంబరు21(ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఫిషరీస్ డే సందర్భంగా తీపర్రుకు చెందిన మత్స్యకార సొసైటీకి జిల్లాలో ఉత్తమ సొసైటీగా అవార్డు దక్కింది.ఈ మేరకు రాజమహేంద్రవరంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ప్రశాంతి సొసైటీ అధ్యక్షుడు మల్లాడి రాంబాబు, ఉపాధ్యక్షుడు ర్యాలీ శ్రీనివాస్‌లను సత్కరించారు. తీపర్రుకు చెందిన కూటమి నాయకులు కంటిపూడి సూర్యనారాయణ, సింహాద్రి సత్యనారాయణ, ప్రత్తిపాటి ప్రసాద్ కుమార్ అభినందించారు.

జీజీహెచ్‌లో అంకాలజీ యూనిట్ ప్రారంభం



జీజీహెచ్‌లో అంకాలజీ యూనిట్ ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ లక్ష్మీ సూర్యప్రభ

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఆరోగ్యవంతమైన సమాజమే అందరి లక్ష్యం కావాలని రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధనాసుపత్రి (జీజీహెచ్) సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ సూర్యప్రభ అన్నారు. రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో గురువారం ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్ ప్రారంభించారు. డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ మార్గదర్శకాల్లో భాగంగా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ప్రభావవంతమైన సేవల ద్వారా భవిష్యత్‌లో కేన్సర్ ప్రభావాన్ని తగ్గించడానికి కృషి చేయడం జరుగుతున్నదన్నారు. డాక్టర్ ప్రశాంత్ సారెల్లా మాట్లాడుతూ కేన్సర్‌పై అవగాహన, మరణాలు తగ్గించడం ప్రాధాన్యతగా యూనిట్ పనిచేస్తుందని అన్నారు. గైనకాలజిస్ట్ డాక్టర్ శిరీష, రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ స్పందన, సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ సమీర, ఈఎన్‌టీ స్పెషలిస్ట్ డాక్టర్ రామరాజు, శస్త్రచికిత్స నిపుణురాలు డాక్టర్ ప్రగతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బడుగుల బతుకుల్లో షాక్!

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి మృతి

ప్రమాదాలు చెప్పి రావంటారు.. ఈ మూడు సంఘటనలే అందుకు నిదర్శనం.. ముగ్గురూ బడుగుజీవులే.. రెక్కాడితే కానీ డొక్కాడని బతుకులే.. గురువారం వారి పని వారు చేసుకుంటుండగా మృత్యువు ఎదురొచ్చింది.. వేర్వేరు ప్రాంతాల్లో విద్యుదాఘాతం ముగ్గురిని బలితీసుకుంది..మూడు కుటుంబాలకు షాక్ మిగిల్చింది.. దీంతో ఆయా కుటుంబాలు కన్నీటి పర్యంతమయ్యారు. ఇక మాకు దిక్కెవరంటూ రోధించారు..

కొబ్బరిమట్టతో కరెంట్ తీగలు పైకెత్తితే షాక్..





దేవరపల్లి,నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): కొబ్బరి మట్టతో విద్యుత్‌తీగలను పైకెత్తడానికి ప్రయత్నించగా షాక్ కొట్టి ఒక వ్యక్తి మృతి చెందాడు. దేవరపల్లి మండలం త్యాజంపూడి గ్రామానికి చెందిన యాదల దిలీప్‌కుమార్ (32) త్యాజంపూడి నుంచి దేవర పల్లి రైతులకు తన సొంత ట్రాక్టర్‌పై గురువారం గడ్డిని తరలిస్తు న్నాడు.యాదవోలు రోడ్డులో పొలంలోకి వెళుతుండగా విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ కనిపిం చాయి.విద్యుత్‌తీగలు గడ్డికి తగిలితే మం టలు చెలరేగే ప్రమాదం ఉందని గుర్తించి కొబ్బరి మట్టతో పైకి ఎత్తేందుకు ప్రయత్నించాడు. దీంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందినట్టు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గోపాలపురం ప్రభుత్వాసుపత్రికి తర లించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. మృతదేహాన్ని పట్టుకుని ఇక మాకు దిక్కెవరంటూ భార్యాపిల్లలు రోదించిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది.

ఆయిల్ ఫాం గెలలు కోసే కత్తి

విద్యుత్ వైర్లపై పడి..



నల్లజర్ల, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి ఊపిరితీసింది. ఆయిల్ ఫాం గెలలు కోసే కత్తి ఆయువు తీసింది. నల్లజర్ల మండలం అయ్యవరం గ్రామానికి చెందిన సూరిబోయిన బుల్లి య్య ఆయిల్ ఫాం తోటలో అదే గ్రామానికి చెందిన కడారి వెంకటేశ్వరరావు(49) గురు వారం ఆయిల్ ఫాం గెలలు కోసేందుకు వెళ్లాడు. వెంకటేశ్వరరావు కాళ్ళకు డ్రిప్ వైర్లు తగిలి ముందుకు పడే క్రమంలో చేతిలో ఉన్న గెలలు కోసే ఇనుప గెడ కత్తి పైన ఉన్న 11కేవీ విద్యుత్ వైర్లపై పడింది. దీంతో విద్యుదాఘాతానికి గురై అక్కడిక్కడే మృతిచెందాడు.వెంకటేశ్వరరావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టానికి తాడేపల్లిగూ డెం తరలించినట్టు ఎస్ఐ సోమరాజు తెలిపారు

ఇనుప నిచ్చెన ఒరిగి..

విద్యుత్ వైర్లపై పడి..

ఉండ్రాజవరం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ వైరుకు నిచ్చెన తగిలి ఒక వ్యక్తి మృతిచెందాడు.కె.సావరం గ్రామంలోని టీచర్స్ కాలనీకి చెందిన మాదాసు నాగేంద్ర (35), నెక్కంటి పవన్ తణుకులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్నారు.గురువారం టీచర్స్ కాలనీ నుంచి తణుకు ఆసుపత్రికి ఇనుప నిచ్చెన సైకిల్‌పై తీసుకెళుతున్నారు. నిచ్చెన బరువుగా ఉండటంతో భుజంపైకి మార్చుకొంటుండగా నిచ్చెన ఒరిగి పక్కనే ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్‌కు తగిలింది. దీంతో విద్యుదాఘాతానికి గురై మాదాసు నాగేంద్ర అక్కడిక్కడే మృతిచెందాడు. పవన్‌కు స్వల్ప గాయాలయ్యాయి. మృతి చెందిన నాగేంద్రకు భార్య గాయత్రి, ఏడాదిన్నర పాప ఉన్నారు. చిరుద్యోగం చేసుకుని జీవనం సాగించే నాగేంద్ర మరణించడంతో భార్య గాయత్రి రోదన చూపరులను కంటతడిపెట్టించింది. కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు.

కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందించాలి

ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



కొవ్వూరు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): టిడ్కో గృహాలను 100 శాతం పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీలో గురువారం ఆయన మాట్లాడుతూ 2014-19లో చంద్రబాబు టిడ్కో గృహాల నిర్మాణం చేపట్టారని, కొవ్వూరులో 480గృహాలు నిర్మించగా పనులు 80శాతం పూర్తయ్యాయన్నారు. అనంతరం వచ్చిన వైఎస్ జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం ఉంటున్న ఇళ్లకు అద్దెలు, ముందుగా చెల్లించిన వాటా సొమ్ముకు వడ్డీలు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. ఈ సందర్భంలో బ్యాంకర్లు రుణానికి సంబంధించి ఈఎంఐలు చెల్లించాలని నోటీసులు అందించడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. త్వరగా గృహాలను లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. అలాగే వైసీపీ ప్రభుత్వంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని, స్కాలర్‌షిప్‌లు, కాస్మోటిక్ చార్జీలు చెల్లించలేదన్నారు. చాలా భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో అద్దె భవనాల్లో హాస్టల్స్ నడుపుతున్నారన్నారు. వసతిగృహ విద్యార్థులకు పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలని ఎమ్మెల్యే ముప్పిడి కోరారు.

రేషన్‌బియ్యంపై మహిళలకు అవగాహన



రేషన్‌బియ్యంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కొవ్వూరు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): రేషన్‌బియ్యం విక్రయిస్తే చర్యలు తప్పవని కొవ్వూరు డివిజన్ ఏఎస్‌వో ఎం.నాగాంజనేయులు తెలిపారు. గురువారం కొవ్వూరు ఇందిరమ్మకాలనీలో మహిళలకు ఎంఎస్‌వో ఎం.సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ రేషన్‌బియ్యం ఎవ్వరికి అమ్మకుండా సద్వినియోగపరుచుకోవాలన్నారు. పీడీఎస్ బియ్యం ప్రాముఖ్యత, వాటిలో ఉండే పోషకాలు, ప్రయోజనాలను మహిళలకు తెలియజేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కిలాని వెంకటలక్ష్మి, రేషన్‌డీలర్లు కక్కిరాల సూరిబాబు పాల్గొన్నారు.

ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ పరిశీలన



వాతావరణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

తాళ్లపూడి, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): తాడిపూడి ఎత్తిపోతల పథకంపై ఉన్న రివర్ లైన్ గేజ్, ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్‌ను ఇంజనీర్ పలివెల అర్జున్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గేజ్‌లో ఉన్న సెన్సార్‌లు, కేబుల్‌లను మార్చి సైట్ వర్కు చేసేలా చూశామని, దీని వల్ల ఎప్పటికప్పుడు వాతావరణ సమాచారం తెలుసుకోవచ్చునన్నారు. స్టేషన్ సూపర్‌వైజర్, ఏఎస్‌వో జె.వెంకట్ మాట్లాడుతూ మండలంలో మూడు ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలు ఉన్నాయన్నారు. అవి వర్షాన్ని, ఉష్ణోగ్రత, గాలి తీవ్రతను లెక్కిస్తాయన్నారు. ప్రతీ సీజన్‌లో స్టేషన్లను ఇంజనీర్లతో తనిఖీ చేయిస్తున్నామన్నారు.కార్యక్రమంలో రైతు గన్నిన సత్తిబాబు, ఎలక్ట్రికల్ ఇంజనీర్ జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్షయ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ



పౌష్టికాహారం అందిస్తున్న దృశ్యం

తాళ్లపూడి, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): క్షయ బాధితులకు నిక్షయమిత్ర మలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధి ఔషధాల కంటే పౌష్టికాహారం తీసుకోవడంతోనే పూర్తిగా నయం అవుతుందని, క్రమం తప్పకుండా 6 నెలల పాటు మందులు వేసుకుంటూ పోషకాహారం తీసుకోవాలన్నారు. ఎవరికైనా 2 వారాల పాటు దగ్గు, ఛాతీలో నొప్పి, జ్వరం రావడం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, కళ్లలో రక్తజీర పడడం వంటి లక్షణాలు కనిపిస్తే ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. షుగర్ వ్యాధితో బాధపడేవారు ఈ వ్యాధి బారిన పడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఎస్ కృపావరం, సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

నల్లజర్లలో ఇంటింటా వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య బృందం

నల్లజర్ల, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఎన్‌సీడీ 3.0 కార్యక్రమంలో భాగంగా గురువారం నల్లజర్లలో వైద్య బృందం ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు చేశారు. డాక్టర్ తెల్లం గంగాధర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వే ద్వారా కుటుంబ సభ్యుల ఆరోగ్య స్థితిగతులు, కుటుంబ ఆరోగ్య చరిత్ర, ఆహారపు అలవాట్లు, రక్తపోటు, షుగర్, హిమోగ్లోబిన్, నోటి క్యాన్సర్ వంటి వ్యాధుల సమాచారం సేకరిస్తున్నామన్నారు. 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరి ఆరోగ్య సమాచారం సేకరించడమే కాకుండా వారికి ఆరోగ్యపరమైన సూచనలు, సలహాలు ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో జీవీవీ ప్రసాద్, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

నిడదవోలు అభివృద్ధే లక్ష్యం : మునిసిపల్ చైర్మన్



లింగంపల్లిలో డ్రైనేజీ పూడికతీత పనులను పరిశీలిస్తున్న దృశ్యం

నిడదవోలు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): నిడదవోలులోని అన్ని వార్డుల్లోనూ పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నిలపడమే తన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. గురువారం స్థానిక 23వ వార్డు లింగంపల్లిలో డ్రైనేజీ పూడికతీత పనులను పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు అందే పౌష్టికాహారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ పట్టణంలో అన్ని వార్డులను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా బాధ్యతలు నిర్వహిస్తున్నామన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, కౌన్సిలర్ మద్దిపాటి నాగశ్రీ, జనసేన నాయకులు మద్దిపాటి ఫణీంద్ర, కట్టా మణికంఠ, భీమడోలు కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

కువైట్ మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం చెక్కులు



చెక్కు అందజేస్తున్న కలెక్టర్ ప్రశాంతి

పెరవలి, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): గత జూన్ నెలలో కువైట్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు అక్కడి ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సాయాన్ని కలెక్టర్ ప్రశాంతి గురువారం తన కార్యాలయంలో అందజేశారు. ఖండవల్లికి చెందిన మొల్లేటి సత్యనారాయణ, అన్నవరప్పాడుకు చెందిన మీసాల శ్రీను గతంలో కువైట్‌లో పనిచేస్తూ అక్కడ జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందారు. అనంతరం వారి మృతదేహాలను ఇక్కడకు తీసుకురాగా ఇక్కడి ప్రభుత్వం కూడా ఆర్థిక సాయం ప్రకటించడంతో మంత్రి దుర్గేష్ ఆ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చెక్కులు అందజేశారు. ప్రస్తుతం ఒక్కొక్క కుటుంబానికి రూ.12 లక్షల 64,050 కువైట్ ప్రభుత్వం సాయం ప్రకటించడంతో ఆ చెక్కులను కలెక్టర్ మృతుల కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ అచ్యుతకుమారి పాల్గొన్నారు.

అసెంబ్లీని సందర్శించిన ఎస్‌కేవీటీ విద్యార్థులు

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఫీల్డ్ టూర్‌లో భాగంగా గురువారం రాష్ట్ర అసెంబ్లీని సందర్శించారు.ఈ మేరకు విద్యార్థులు అసెంబ్లీ వద్ద రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీపై విద్యార్థులకు ఎమ్మెల్యే అవగాహన కల్పించారు.

సమావేశాలు వీక్షించిన 'ఆర్ట్స్' విద్యార్థులు

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన విద్యా, వినోదదాయకంగా సాగిందని ప్రిన్సిపాల్ రామచంద్ర ఆర్‌కే గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రాజనీతిశాస్త్రం, జర్నలిజం, సోషల్‌వర్క్, తత్వశాస్త్ర విద్యార్థులు ఆయా విభాగాల అధ్యాపకులతో ఈ పర్యటన సాగిందన్నారు. ఏపీ విధాన సభ ఆహ్వానంతో రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్ సహకారంతో తమ కళాశాల విద్యార్థులు అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కలిగిందన్నారు. సచివాలయ భవన సముదాయం, ఉండవల్లి గుహల వీక్షణం, అంబేద్కర్ సామాజిక న్యాయశిల్పం ప్రాంగణాన్ని సందర్శించారన్నారు.

కౌలు రైతులకు రుణాలివ్వాలి

» జిల్లా కలెక్టర్ ప్రశాంతి
» రెండో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష
» శాఖల వారీగా లక్ష్యాలు సాధించాలని అధికారులకు ఆదేశం



వ్యవసాయ శాఖ రూపొందించిన ప్రచురణలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

రాజమహేంద్రవరం సిటీనవంబరు 21(ఆంధ్రజ్యోతి):కౌలు రైతులకు రుణాలు మంజూరు చేసి, రైతు ఆర్థిక స్థితిని మెరుగుపరచే విధంగా రుణాల లక్ష్యల ప్రగతిని సాధించాలని జిల్లా కలెక్టర్ పి.ప్ర శాంతి అన్నారు. గురువారం కలెక్టర్ చాంబర్‌లో వ్యవసాయం, హార్టికల్చర్, మత్స్యశాఖ, మైక్రో ఇరిగిషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్‌బీ, డీఆర్‌డీఏ శాఖల ద్వారా చేపటి అమలు చేస్తున్న ప్రగతి లక్ష్యాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ మొదటిగా జిల్లాలో వ్యవసాయ అను బంధ రంగాలు, ప్రభుత్వ ప్రాధాన్యత పనులు, సంక్షేమ శాఖల పనితీరుపై శాఖల వారీగా రెండో వంద రోజుల కార్యాచరణ అమలుకై నిర్ధేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే వ్యవసాయ రంగంలో చేపట్టిన కార్యక్రమాల లక్ష్యసాధనను పూర్తిచేయాలన్నారు. భూసార పరీక్షలు, వరితో పాటు ఇతర అంతర పంటలను ప్రోత్సహించాలన్నారు. కౌలు రైతులకు రుణాలు మంజూరు చేసి, రైతు ఆర్థిక స్థితిని మెరుగుపరచే విధంగా రుణాల లక్ష్యల ప్రగతిని సాధించాలన్నారు. జిల్లాలో మామిడి, అరటి, కోకో పండ్ల తోటల ప్రగతిపై సమీక్షించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన అంతర్గత రహదారులు లింక్ రోడ్ల నిర్మాణం, నిడదవోలు పట్టెంపాలెం రహదారి అభివృద్ధికి అంచనాలు రూపొందించాలన్నారు. రోడ్లు భవనాల శాఖ ద్వారా చేపట్టిన వివిధ పనుల పురోగతిపై సమీక్షించారు. జిల్లాలో రహదారుల అభివృద్ధికి రూ.10 కోట్లతో 120 పనులు మంజూరు కాగా 46 పనులకు టెండర్లు ప్రక్రియ పూర్తికాగా 19 గ్రౌండ్ లెవెల్లో ఉన్నాయని, 6పనులు పూర్తయ్యాయన్నారు. డ్రైన్, కల్వర్టుకు సంబంధించి రూ.15 కోట్లతో 74పనులు మంజురు కాగా టెండర్లు ప్రక్రియలో ఉన్నట్టు తెలిపారు. అలాగే మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ ద్వారా చేపట్టిన పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన తొలి 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక, ప్రగతి చేపట్టిన పనులను రెండో 100 రోజుల లక్ష్యాలను సాధించడంలో సమన్వయంతో పనిచేయాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్.మాధవరావు, జిల్లా మత్స్య శాఖాధికారి వి.కృష్ణారావు, జిల్లా మైక్రో ఇరిగిషన్ అధికారి ఎ.దుర్గేష్, బి.సుజాతకుమారి, డీఆర్‌డీఏ పీడీ ఎన్వీవీఎస్ మూర్తి, జిల్లా ఆర్‌అండ్‌బీ అధికారి ఎస్‌బీవీ రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయానికి మరింత ప్రాధాన్యం

రాజమహేంద్రవరం రూరల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయానికి మరింత ప్రాధాన్యమివ్వాలని కలెక్టర్ ప్రశాంతి అన్నారు. కలెక్టరేట్‌లో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలపై రూపొందించిన పుస్తకం, ఇతర సాధనాలను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. వ్యవసాయ శాఖ రూపొందించిన పుస్తకంలో ఆరోగ్యం, పోషణ, మహిళా సంఘాల పాత్ర, వంటి తొమ్మిది సార్వత్రిక సూత్రాలపై రైతులకు పూర్తి స్థాయిలో అర్థమయ్యేలా రూపకల్పన చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్.మాధవరావు, ప్రకృతి వ్యవసాయ శాఖ డీపీఎం బి.తాతారావు, ప్రాథమిక రంగ శాఖల అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో గురువారం ట్రాఫిక్ రూల్స్‌పై ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు.తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ బి.మల్లికార్జున, పీవోలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలి

ఉండ్రాజవరం, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): ప్రజలు తమ ఆధార్ కార్డులను అప్‌డేట్ చేసుకోవాలని ఎంపీడీవో వీఎస్ రామారావు చెప్పారు. గురువారం మండలంలోని దమ్మెన్ను, చివటం గ్రామాల్లో నిర్వహిస్తున్న ఆధార్ ప్రత్యేక కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ ప్రత్యేక క్యాంపు శుక్రవారం వరకు కొనుసాగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

పశువుల్లో గర్భకోశ వ్యాధులపై ఉచిత పరీక్షలు

ఉండ్రాజవరం, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్రీయ గోకుల్ మిషన్‌లో భాగంగా పశువులకు గర్భకోశ వ్యాధులకు ఉచిత వైద్యం అందజేస్తున్నట్టు ఏపీ పశుగణాభివృద్ధి సంస్థ పెంటపాడు డీఎల్‌డీఏ డాక్టర్ జి.ఏ సురత్నం చెప్పారు. గురువారం ఉండ్రాజవరంలోని పశువైద్య శాల వద్ద పశువుల గర్భకోశ వ్యాధులకు ఉచిత చికిత్స కార్యక మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెయ్యదూడలు, పశువుల్లో వచ్చే వ్యాధులను రైతులు గుర్తించి సకాలంలో వైద్యం అందించాలని చెప్పారు. సుమారు 70 పశువులకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో కొవ్వూరు పశుసంవర్థక శాఖ డీడీ డాక్టర్ ఎస్.సత్యనారాయణ, స్థానిక పశువైద్యాధికారి పి.శ్రీనివాస్‌వర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

ఉండ్రాజవరం ఉపాధి పథకం టీఏగా కాంతారావు

ఉండ్రాజవరం, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): ఉండ్రాజవరం జాతీయ ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్‌గా జి. కాంతారావు గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈయన నిడదవోలు మండలం నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన ఎం.శ్రీనివాస్ సీతానగరం బదిలీ అయ్యారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెరవలి, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): మండలంలో 33/11 కేవీ ఫీడర్లలో మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ట్రాన్స్‌కో ఈఈ నారాయణ అప్పారావు తెలిపారు. ఖండవల్లి, అన్నవరప్పాడు, పిట్టలవేమవరం, నల్లాకుల వారిపాలెం, పెరవలి గ్రామాలకు ఉదయం 8నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు చెప్పారు. వ్యవసాయ విద్యుత్ సరఫరాకు ఉదయం 4 నుంచి 8గంటల వరకు, మధ్యాహ్నం 1నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ ఇవ్వనున్నట్టు తెలిపారు.

దేవరపల్లి: దేవరపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో కొత్త విద్యుత్‌లైన్లు వేయడానికి ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు సబ్‌స్టేషన్ ఏఈఈ సీహెచ్.వెంకట్రావు తెలిపారు. అలాగే దేవరపల్లి ఇండస్ట్రియల్ ఫీడర్‌లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు సరఫరా నిలిపివేస్తామని చెప్పారు.

మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించాలి

ఉండ్రాజవరం, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు పిల్లలకు మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించాలని ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ రాజమండ్రి విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సంస్థ ప్రాజెక్టు మేనేజర్ బలరామకృష్ణ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా నేరమని, దీనిపై మహిళలు, బాలికలకు ఎక్కువగా అవగాహన కల్పించాలన్నారు. శిక్షణలో భాగంగా మానవ అక్రమ రవాణా ఎలా జరుగుతుందో వివరించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శ్రావ్యశృతి, అనిల్‌కుమార్, సుప్రియ, చెన్నకేశవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీవీతోనే వార్తాప్రసారాలు చూడగలిగాం

» ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సభ్యుడు సత్యనారాయణ » వరల్డ్ టెలివిజన్ డే



టీవీని కనిపెట్టిన శాస్త్రవేత్త ఫొటోను ప్రదర్శిస్తున్న టెక్నీషియన్లు

నిడదవోలు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ వ్యాప్తంగా టెలివిజన్ వచ్చిన తరువాత ప్రజలు వినోదాన్ని, వార్తా ప్రసారాలను చూడగలిగారని దీంతో పాటు ఎందరో యువత టెలివిజన్ రిపేరు వర్కు ఎంచుకుని బతుకుతున్నారని ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సభ్యుడు పామర్తి సత్యనారాయణ అన్నారు. వరల్డ్ టెలివిజన్ డే సందర్భంగా గురువారం నిడదవోలులో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో గౌతమి ఎలక్ట్రికల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక చర్ల సుశీల వృద్ధాశ్రమంలో దుప్పట్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అధికారంలోకి వచ్చిన పాలకులు టెక్నీషియన్ల సంక్షేమాన్ని మరిచారని ఏఒక్క పథకం కూడా టెక్నీషియన్లను ఆదుకోలేకపోతుంతోన్నారు.అనంతరం టీవీ టెక్నీషియన్లను సత్కరించారు. కార్యక్రమంలో ఎంవీ రామిరెడ్డి, మహమ్మద్ ఆలీ, కోదాటి శ్రీనివాస్, వెలిగట్ల శ్రీనివాస్, ఎస్‌కే వలి పాల్గొన్నారు.

బాధితులకు సీఎం సహాయ నిధి మంజూరు



మురళీ కుటుంబీకులకు ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి

గోపాలపురం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రాణాపాయస్థితిలో ఉన్న ప్రతిఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవనిలాంటిదని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. గోపాలపురం నియోజకవర్గం యాదవోలు గ్రామానికి పదిలం మురళీ రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఆపరేషన్ చేయించినప్పటికీ కాలికి ఇన్‌ఫెక్షన్ రావడంతో హైదరాబాదులోని ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో పదిలం మురళీ చికిత్స నిమిత్తం రూ.1,16,711 ఎల్‌వోసీ ముఖ్యమంత్రిని కలిసి మంజూరు చేయించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే త్యాజంపూడి గ్రామానికి చెందిన టపా రంగారావుకు క్యాన్సర్ వైద్యం నిమిత్తం రూ.3 లక్షలు ఎల్‌వోసీ మంజూరు చేయించినట్టు తెలిపారు. కార్యక్రమంలో నుదురుమాటి శ్రీను, యర్రగొల్ల అంజిబాబు, మధు అనిశెట్టి, కొడూరి వెంకటరత్నం, శ్రీనివాస్, అక్కిన భూపతిరావు, ఎంపీటీసీ కాళ్ల వెంకటరత్నం, ఆదిరెడ్డి రాంబాబు పాల్గొన్నారు.

అయ్యప్ప దీక్షధారుల ఇరుముళ్లు



అయ్యప్పస్వామి ఆలయంలో స్వామి ఇరుముళ్ల కార్యక్రమం

దేవరపల్లి, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): దేవరపల్లిలో అయ్యప్ప దీక్షధారులు అయ్యప్పస్వామి, ఉమారామలింగేశ్వరస్వామి ఆలయాల వద్ద గురువారం ఇరుముళ్ల కట్టు ప్రారంభించారు. గురుస్వాములు పొన్నాడ వెంకటరమణ, నాగాచార్యులు, జుట్టా నాగేశ్వరరావు ఇరుముళ్లు కట్టారు. స్వాములు గ్రామంలోని అన్ని గుళ్లకు వెళ్లి ప్రదక్షిణలు నిర్వహించి శబరిమలై బయలుదేరారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



నిరసన తెలుపుతున్న అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు

రాజమహేంద్రవరం కల్చరల్ నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): తమిళనాడు హోసూర్‌లో బుధవారం న్యాయవాదిని హత్యచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని రాజమహేంద్రవరంలో అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దర్నాల కోటేశ్వరరావు పేర్కొన్నారు.తమిళనాడు ఘటనను నిరసిస్తూ రాజమహేంద్రవరం జిల్లా కోర్టు సమీపంలో నిరసన ప్రదర్శన చేశారు. తమిళనాడు ప్రభుత్వం ఈ ఘటనను తీవ్రంగా పరిగణించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీర అరుణ్‌కుమార్,కాశి శ్రీనివాసరావు,కె.శ్రీనివాస్, కేఎస్‌వీ.బాబు,పీఎల్.నాగేశ్వరరావు,జి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థినిపై గ్యాంగ్ రేప్ అమానుషం

సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట రాజమహేంద్రి విద్యాసంస్థల విద్యార్థినుల నిరసన



ఆర్డీవో కృష్ణనాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : విశాఖపట్నంలో లా చదువుతున్న విద్యార్థినిపై గ్యాంగ్ రేప్‌కు పాల్పడడం అమానుషమని రాజమహేంద్రి మహిళా విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ టీకే విశ్వేశ్వరరెడ్డి అన్నారు.ఈ మేరకు గురువారం రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట రాజమహేంద్రి విద్యాసంస్థల విద్యార్థినులు నిరసన ప్రదర్శన చేశారు. ఆర్డీవో కృష్ణనాయక్‌కు నిరసనతో కూడిన వినతిపత్రం అందజేశారు.దీనిపై స్పందించిన ఆర్డీవో మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తేతలి సత్యసౌందర్య, ఎన్ఎస్ఎస్ పీవోలు వీరవెంకట్రావు, ఎంకేఎస్.ప్రసాద్, కె.సుధారాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రభుత్వోద్యోగుల మహాసభను జయప్రదం చేయాలి

జిల్లా ఉపాధ్యక్షుడు సాంబ్రాలిన్



తహశీల్దార్ విద్యాపతికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం

గోపాలపురం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల జిల్లా సంఘం ఆధ్వర్యంలో డిసెంబరు 8న జరిగే మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సాంబ్రాలిన్ అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ విద్యాపతికి కార్యాలయంలో మహాసభల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా సాంబ్రాలిన్ మాట్లాడుతూ 8న రాజమహేంద్రవరంలోని జేకే గార్డెన్స్‌లో ఉదయం 10గంటలకు ఈ సమావేశం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం యూనిట్ ఉపాధ్యక్షుడు ఎం.కమల్‌సుందర్, కొవ్వూరు యూనిట్ ఉపాధ్యక్షుడు శ్రీనివాసరాజు, కేఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగిన మైకంలో పురుగుల మందు తాగేశాడు

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నిడదవోలు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగిన మైకంలో పురుగుల మందు తాగిన నిడదవోలు మండలం కోరుపల్లికి చెందిన నిచ్చెనకోళ్ల వీర వెంకట కృష్ణమూర్తి (34) చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్టు సమిశ్రగూడెం ఎస్ఐ కె.వీరబాబు తెలిపారు. బుధవారం రాత్రి పురుగుల మందు తాగిన కృష్ణమూర్తిని తణుకు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్టు తెలిపారు. దీనిపై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. కాగా కృష్ణమూర్తికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

పాఠశాలకు ఇన్వర్టర్ అందజేత

గోపాలపురం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): స్థానిక బీఆర్ అంబేద్కర్ గురుకుల ఆశ్రమ బాలికల పాఠశాలకు గోపాలపురానికి చెందిన దాత మద్దిపాటి గంగరాజు రూ.25 వేలు విలువ చేసే ఇన్వర్టర్ గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవికి అందజేశారు.విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగే సమయంలో చిన్నారులు చీకట్లో ఉంటున్నారని గుర్తించి ఇన్వర్టర్ అందించినట్టు గంగరాజు తెలిపారు.

కళాశాల బస్సు అద్దాన్ని పగలుగొట్టిన యువకులు

నల్లజర్ల, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): కళాశాల బస్సు అద్దాన్ని పగలుగొట్టిన ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసినట్టు నల్లజర్ల పోలీసులు తెలిపారు. తాడేపల్లిగూడెంలోని నారాయణ కళాశాల నుంచి 70మంది విద్యార్థులతో బస్సు ఆవపాడు వెళుతోంది. ప్రకాశరావుపాలెం సచివాలయం వద్ద ముగ్గురు యువకులు బైక్ కీచైన్ పడిపోవడంతో వెదుకుతున్నారు. ఇంతలో అక్కడకు చేరుకున్న కళాశాల బస్సు డ్రైవర్ ఎక్కువ సార్లు హరన్ వేయడంతో ఒక్క నిమిషం ఆగలేవా అంటూ యువకులు డ్రైవర్‌ను అన్నారు. దీంతో మాట మాట పెరిగి రాయితో డ్రైవర్ పక్కనే ఉన్న బస్సు అద్దాన్ని పగులగొట్టి పరారయ్యారు. డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

నన్నయ విద్యార్థికి గాయాలు

రాజానగరం, నవంబరు 21: జాతీయ రహదారిపై నన్నయ వర్సిటీ ఎదురుగా హైవేపై లారీ ఢీకొని విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. ఏలేశ్వరానికి చెందిన గారా సన్ని నన్నయలో ఫస్టియర్ ఇంజనీరింగ్ చదువుతున్నాడు.గురువారం వర్సిటీ నుంచి బయటకు వచ్చి హైవే మార్జిన్‌లో నడుచుకుంటూ వెళుతుండగా ప్రమాదం జరిగింది.దీంతో అతను గాయాలపాలయ్యాడు. స్థానికులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు.